ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 21, జూన్ 2024 16 పేజీలు


# భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలగదు



- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- ప్రజాహితం కోసం జర్నలిస్టులు పాటుపడాలి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ముగిసిన టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభలు

2వ పేజీలో...



# సింగరేణిని బొందపెట్టిందే కేసీఆర్



- సన్నిహితుల సంస్థల కోసం గనుల వేలంలో పాల్గొనలేదు
- లిక్కర్ స్కామ్ కంపెనీకి పరోక్షంగా సహకరించారు
- అరబిందోకు కోయగూడెం, ప్రతిమకు సత్తుపల్లి బ్లాక్ అప్పగించారు
- ఆధారాలతో సహా కేసీఆర్ కుట్రను నిరూపించడానికి సిద్ధం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మలతో కలిసి మీడియా సమావేశం

2వ పేజీలో...

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

రాష్ట్రంలో సింగరేణి సంస్థను బొందపెట్టిందే కేసీఆర్ అని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క అన్నారు. తనకు సన్నిహితుల సంస్థలకు బొగ్గు గనులను అప్పగించేందుకే వేలంపాటలో పాల్గొనలేదని విమర్శించారు. లిక్కర్ స్కామ్‌లో ఉన్న అరబిందో కంపెనీకి చెందిన ఆరో మైనింగ్ సంస్థకు కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌ను ప్రతిమ గ్రూప్‌కు చెందిన శ్రీ అవంతిక కాంట్రాక్టర్స్ సంస్థకు సత్తుపల్లి మూడో బ్లాక్ దక్కించుకునేందుకు కేసీఆర్ పరోక్షంగా సహకరించారని ఆరోపించారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన మీడియాతో

# ఆదాయం అదృశ్యం

## ధాన్యం కొనుగోళ్లలో భారీ అవినీతి

అశ్వారావుపేట-ప్రభాతవార్త



మధ్యపేజీలో...




- 2012 బ్యాచ్‌లో పదోన్నతులు లేక ఎస్సైల నిరీక్షణ
- 317 జీవో ప్రభావంతో పదోన్నతుల కోసం వెయిటింగ్
- డిప్యూటీ సీఎంను కలిసిన ఎస్సైలు

# పదోన్నతుల కోసం.. ఎదురుచూపులు

కొత్తగూడెం క్రైం, జూన్ 20 - ప్రభాతవార్త:

"వీరంతా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు అనగా సుమారు పుష్కరకాలంగా ఒకే క్యాడర్‌లో పనిచేస్తున్న వారు... జాయిన్ అయిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎస్సైలుగా విధులు నిర్వహిస్తూ పదోన్నతుల కోసం నిరీక్షిస్తున్న వారు... పోలీస్ శాఖలో పదోన్నతుల ప్రక్రియ తరచూ చర్చనీయాంశమవుతోంది. నిన్నమొన్నటి వరకు పాత జోన్ల మధ్య వివాదాలు తలెత్తగా.. ఇప్పుడు కొత్తగా మల్టీ జోన్లు ఏర్పాటైన వీటికి పరిష్కారం కనిపించడం లేదు. 2012 బ్యాచ్‌కు చెందిన ఎస్సైలు పదోన్నతుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.



ఈ నేపద్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. ఒకే క్యాడర్‌లో 12 ఏళ్లుగా విధులు నిర్వహించాల్సి వస్తోందని, తమకు పదోన్నతులు కల్పించాలని కోరారు. 2012 బ్యాచ్‌లో ప్రమోషన్లు పొందిన వారు పోగా మిగిలిన వారు 110 మంది వరకు ప్రమోషన్లు రాలేదు. వీరంతా తమకు ఎప్పుడు

2లో...



## వ్యవసాయాన్ని లాభదాయకంగా మలచాలి : కలెక్టర్

16లో...



## టీయూడబ్ల్యూ(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా విరాహత్ అలీ, కె.రాం నారాయణ

2లో..

# సింగరేణిని బొందపెట్టిందే కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ 2015 ఫిబ్రవరిలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం మైన్స్ అండ్ మినరల్స్ యాక్ట్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) 1957 చట్టాన్ని సవరణ చేస్తూ, బొగ్గు గనులను ఏ సంస్థకి కేటాయించకుండా వేలం వేసే విధానాన్ని తీసుకువచ్చినప్పుడు బీఆర్ఎస్ ఎంపీలు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. చట్టాన్ని చేసింది బీజేపి అయితే దానికి బీఆర్ఎస్ మద్దతు పలికి ఇప్పుడు మాత్రం కాంగ్రెస్‌కు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో గనుల వేలంలో సింగరేణి పాల్గొనకుండా కుట్రపూరితంగా అడ్డుకున్నది కూడా కేసీఆర్ అని అన్నారు. 2021 అక్టోబర్ 29న సింగరేణి బోర్డు సమావేశమై బొగ్గు గనుల వేలంలో పాల్గొనాలని నిర్ణయం తీసుకుంటే, 2021 నవంబర్ 5న కోర్ కమిటీ సమావేశమై అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశాలతో గోదావరి తీరంలోని బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనవద్దని నిర్ణయం చేశారు. కేసీఆర్ కుట్ర కారణంగా అత్యంత అనుభవం కలిగి, సామర్థ్యం ఉన్న సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోవడంతో కోయగూడెంను ఆరో మైనింగ్ కంపెనీ, సత్తుపల్లి బ్లాక్‌ను ప్రతిమ గ్రూపునకు చెందిన కంపెనీ దక్కించుకున్నాయి. రాష్ట్రంలో గనుల వేలంలో సింగరేణిని పాల్గొనవద్దని చెప్పిన కేసీఆర్, ఆ తర్వాత ఒడిశాలోని బంపీ బ్లాక్ వేలంలో పాల్గొనాలని పంపారని భట్టి విక్రమార్క చెప్పారు. పదేళ్లు సింగరేణిని సర్వనాశనం చేసి ఇప్పుడు దొంగే దొంగ అని అరిచినట్టుగా బీఆర్ఎస్ వ్యవహారం ఉందన్నారు. కేసీఆర్, కేటీఆర్ గానీ ఇంకెవరైనా దీనిపై మాట్లాడడానికి వస్తే ఆధారాలతో సహా ఈ కుట్రలను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని భట్టి సవాల్ చేశారు. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే తాటతీస్తారని హెచ్చరించారు.

రాష్ట్రంలో 40చోట్ల బొగ్గు ఉత్పత్తి జరుగుతుంటే 2032 నాటికి 22బొగ్గు గనుల్లో మూసివేతకు గురవుతాయని భట్టి చెప్పారు. అప్పుడు కూడా బొగ్గు ఉత్పత్తి సజావుగా జరగాలన్నా, సింగరేణి సంస్థ కేవలం చరిత్రగా మిగిలిపోకుండా ఉండాలన్నా కొత్త గనులు కావాల్సిందేనన్నారు. సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వానికి 51శాతం, కేంద్రానికి 49శాతం వాటా ఉన్నందున వేలంతో సంబంధం లేకుండా బొగ్గు గనులను కేటాయించాలని భట్టి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తెలంగాణపై ఏ మాత్రం ప్రేమ, చిత్తశుద్ధి ఉన్నా గనులశాఖ మంత్రిగా ఒడిశాలోని నైనీ బ్లాక్ తరహాలోనే రాష్ట్రంలోని శ్రావణపల్లి బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ఏడాది మార్చిలో అప్పటి కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషిని కలిసి ఇదే విషయంపై ప్రభుత్వం తరఫున లేఖను ఇచ్చామని తెలిపారు. ఇప్పుడు కూడా రాష్ట్రంలోని అన్ని పార్టీల ప్రతినిధులతో కలిసి ప్రధాని మోడీని కలిసేందుకు సిద్ధమని చెప్పారు. దీనిపై బీఆర్ఎస్ కూడా ముందుకు రావాలన్నారు. ఇక అలాట్ చేసిన టైమ్ దాటిపోవడంతో కోయగూడెం బ్లాక్‌ను ఆరో మైనింగ్ కంపెనీ, సత్తుపల్లి మూడో బ్లాక్‌ను అవంతిక కాంట్రాక్టర్స్ కంపెనీలు లీజును కోల్పోయే పరిస్థితి వచ్చిందని భట్టి చెప్పారు. ఈ రెండు కంపెనీలు వేసిన బిడ్ కంటే 0.5శాతం అదనంగా చెల్లించి గనులను తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, స్విస్ ఛాలెంజ్ పద్ధతిలో వాటిని సింగరేణికి అప్పగించాలని భట్టి కోరారు. భవిష్యత్‌లో కూడా గోదావరి తీరంలోని గనులన్నీ సింగరేణికి కేటాయించేలా ప్రధాని నరేంద్రమోడీని ఒప్పించేందుకు ప్రభుత్వం తరఫున వచ్చే అఖిలపక్షానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమయం ఇప్పించాలని కోరతామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులు, అఖిలపక్ష ప్రతినిధులు ఢిల్లీ వెళ్తామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, ఎలాంటి బేషజాలకు పోబోమని భట్టి తెలిపారు. తెలంగాణకి చెందిన మనిషిగా కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రి కనుక రాష్ట్ర ప్రయోజనాల కోసం చొరవ తీసుకోవాలన్నారు. సత్తుపల్లి కోయగూడెంతో పాటు శ్రావణపల్లి బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలన్నారు.

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వెలుగులు నింపిన సంస్థగా తలమానికంగా నిలిచిన సింగరేణి సంస్థను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. 2016 ఒరిస్సాలోని నైనీ బ్లాక్‌ను ఎటువంటి వేలం పాట లేకుండా సింగరేణికి కేటాయించారని, అలాగే తెలంగాణలోని గనులను కూడా సింగరేణికి కేటాయించాలన్నారు. తమ సన్నిహితులకు చెందిన కంపెనీలకు ఇవ్వాలని కోరడం లేదని, సింగరేణి చేయలేదు అనుకుంటేనే వేలానికి వెళ్లాలని కోరారు. తెలంగాణ బిడ్డగా, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్రను గమనించిన వ్యక్తిగా ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి గనులు ఇవ్వాలన్నారు. వేలం వేసి ప్రైవేట్ సంస్థలకు గనులు కేటాయించాలన్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను, వ్యవహార శైలిని ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మట్టా రాగమయి, బాలాజీ నాయక్, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ పాల్గొన్నారు.

# పదోన్నతుల కోసం ఎదురుచూపులు...

(మొదటి పేజీ తరువాయి..)

ప్రమోషన్ వస్తుందా అని ఎదురుచూస్తున్న వారు. సేమ్ బ్యాచ్‌లో 12 ఏళ్లుగా విధులు నిర్వహించాల్సి వస్తోంది. అయితే తాజాగా ఏర్పడిన ఖాళీల్లో తమను భర్తీ చేయాలని వారు వేడుకుంటున్నారు. అందరి క్యాడర్లు మారినా కానీ పుష్కరకాలంగా తమ క్యాడర్ ఎందుకు మారడం లేదంటూ వారంతా అసహనం వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణలో నిరంతరం అంకితభావంతో పనిచేస్తూ శాంతిభద్రతల పర్యవేక్షణకు నిరంతరం పాటుపడుతున్నా కానీ తమ శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదంటూ వారు మనోవేదన చెందుతున్నారు.

**– 2012 బ్యాచ్‌లో పదోన్నతులు లేక ఎస్సైల నిరీక్షణ...**

2012 బ్యాచ్‌కు చెందిన ఎస్సైలు గత పుష్కరకాలంగా ఒకే క్యాడర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా రోడ్ సేఫ్టీ వింగ్‌లో, రిటైర్డ్ అయిన వేకెన్సీలు ఉన్నాయి. కానీ తమను ఆ ఖాళీల్లో తీసుకోవాలంటూ వేడుకంటున్నారు. 1995-96 బ్యాచ్‌లో ఉన్న సీఐలు 23 మందికి కూడా ప్రమోషన్లు రావాల్సి ఉంది. వీరంతా ప్రమోషన్ల కోసం నిరీక్షిస్తున్నారు. పోలీస్ స్టేషన్ అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. మన జిల్లాలో అప్‌గ్రేడ్ కావాల్సినవి 40 ఉన్నాయి. పోలీస్ స్టేషన్లు అప్‌గ్రేడ్ చేస్తే చాలా వరకు తమకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. తమకు ఎలాగైనా పదోన్నతులు కల్పించేలా చొరవ చూపాలని వేడుకున్నారు.

**– సీనియార్టీ జాబితాలో వెనుకబడి...**

317 జీవో ఆధారంగా 2023 మే నెలలో స్థానికతను పక్కనపెట్టి సీనియార్టీని పరిగణలోకి తీసుకొని ఎస్సైల జాబితాను రూపొందించారు. మరోవైపు ఇదే సీనియార్టీ ప్రాతిపదికన మల్టీ జోన్ 2 నుంచి ఏకంగా 66 మంది ఎస్సైలు మల్టీ జోన్1లోకి మారారు. దీంతో అప్పటికే మల్టీజోన్1లో ఉన్న పలువురు ఎస్సైలు సీనియార్టీ జాబితాలో వెనుకబడిపోయారు. ఈ నేపథ్యంలో 2023 జూన్‌లో 30 మంది, జూలైలో మరో 24 మంది ఎస్సైలకు ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు దక్కాయి. ఇది పూర్వ వరంగల్ జోన్‌కు చెందిన పలువురు ఎస్సైలకు ఆశనిపాతంలా మారింది. పూర్వ వరంగల్ జోన్‌కు చెందిన మొత్తం 146 మంది ఎస్సైల్లో 2021-22 సంవత్సరానికి సంబంధి పదోన్నతుల ప్యానెల్‌లో 42 మంది సీఐలైపోయారు. తదుపరి ప్యానెల్‌లో పదోన్నతులు దక్కాల్సిన పాత వరంగల్ జోన్ ఎస్సైలు మాత్రం 317 జీవో కారణంగా సీనియార్టీ జాబితాలో వెనుకబడి పోయి ఇప్పటికే పదోన్నతుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే 317 జీవో కారణంగా అన్యాయానికి గురైన తమకు న్యాయం చేయాలంటూ వీరంతా డిప్యూటీ సీఎంను కలిశారు.

# ఇష్టపడి చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**చంద్రుగొండ, జూన్ 20 – ప్రభాతవార్త:**



ఇష్టపడి చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం మండలంలోని చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో నేరుగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతీ రోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత విద్యను అందిస్తారన్నారు. అర్థంకాని సబ్జెక్టులను ఉపాధ్యాయులను మళ్లీ, మళ్లీ అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మద్దుకూరు గ్రామానికి చెందిన ఉపాధిహామీ పథకం కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గత ఏడాది నర్సరీ మొక్కలను తెచ్చి హరితహారం కార్యక్రమంలో నాటడం జరిగిందని, నేటికీ వాటి డబ్బులు పూర్తిగా రాలేదని, చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయని, విచారణ చేపట్టాలని కూలీలు కోరారు. దీనికి స్పందించిన కలెక్టరన విచారించి తగిన చర్యలు తీసుకుంటామిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, పీఆర్ ఈఈ సత్యనారాయణ, ఎంఈవో సత్యనారాయణ, సీడీపీవో నిర్మలాజ్యోతి, ఏఈ శ్రీనివాస్, హెచ్‌ఎం భవాని, పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణ మాత్రలు ప్రతి విద్యార్థి వేసుకోవాలి

## డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మాలతి

**ఖమ్మం,జూన్ 20, ప్రభాతవార్త:**

స్థానిక ఎన్ఎస్‌పి క్యాంప్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్ మాత్రలు మింగించే కార్యక్రమాన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మాలతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని(1-19) వయస్సుగల పిల్లలందరికి ఈ మాత్రలు మింగిస్తారని, దీనికోసం అన్ని స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్ శాఖల సహకారంతో పిల్లలందరికి నులిపురుగుల నివారణ మాత్రలు మింగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి స్కూల్ నందు ఒక నోడల్ ఆఫీసర్‌ను గుర్తించి కార్యక్రమ పర్యవేక్షణను చేస్తున్నామని తెలిపారు. పిల్లలకు రక్తహీనత నుండి కాపాడి వారిని ఆరోగ్యం మంచిగా ఉంటే చురుగ్గా, చదువుతారని తద్వారా ఆరోగ్యవంతమైన పిల్లలను తయారుచేసి భావిభారత ఆరోగ్య పిల్లలను అందించడానికి అందరూ సహాయపడాలని ఆమె చెప్పారు. ముఖ్యంగా పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ గోర్లు కత్తిరించుకోవాలని, బహిర్గత మల విసర్జన చేయకూడదని ఆమె తెలిపారు.

# భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలగదు...

## అందరికీ ఇళ్లు, విద్య, వైద్యం అందించడమే లక్ష్యం

## టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల ముగింపుసభలో

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

భావ ప్రకటన స్వేచ్ఛకు తమ ప్రభుత్వంలో భంగం కలగదని నిర్మాణాత్మకమైన విమర్శ అవసరమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర మహాసభల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర నూతన అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మీడియా భద్రత కోసం ఒక చట్టాన్ని తీసుకురావాలనే మీడియా ఆకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచనతో తాను ఏకీభవిస్తున్నానని ఆ చట్టాన్ని తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. పేదలందరికి ఇల్లు, విద్య, వైద్యం ఉచితంగా అందించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని విక్రమార్క పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు త్వరలోనే జరుగుతుందని హామీ ఇచ్చారు. జర్నలిజంలో యాజమాన్యాల ఆలోచనలు ఎలా ఉన్నా జర్నలిస్టు ఉన్నత ఆలోచనలతో సమాజానికి మేలు చేసే వార్తలు రాయాలని అన్నారు. జర్నలిజానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో జర్నలిస్టులు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. రుణమాఫీ విషయంలో అనుమానాలు, అపోహాలు వద్దని, తప్పకుండా నూరుశాతం చేసి తీరుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిమతానికి అనుగుణంగా పనిచేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామని అన్నారు. తెలంగాణ వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని, ఉద్యోగాలు తదితర సౌకర్యాలన్నీ వస్తాయని అందరూ భావించారని, అది జరగలేదని, అదే సందర్భంలో మీడియా సహ ప్రజాస్వామ్యంలో ప్రజల భావ స్వేచ్ఛ విధ్వంసం అయిందన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతిశీల భావాలు కలిగిన ఖమ్మంలో మహాసభలు జరగడం అభినందనీయమన్నారు. ఈ సభలో మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఈ సభలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయుడు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాహితం కోసం జర్నలిస్టులు పాటుపడాలి

## టియూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభల్లో మంత్రి తుమ్మల

ప్రజాహితం కోసం జర్నలిస్టులు పాటుపడాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఉషాహరి కన్వెన్షన్‌లో అమర్‌నాథ్ ప్రాంగణంలో గురువారం జరిగిన టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర మహాసభల్లో రెండో రోజు గురువారం మంత్రి పాల్గొని ప్రసంగించారు. జర్నలిజం కత్తిమీద సాము లాంటిదన్నారు. నీతి నిజాయితీతో పనిచేసే ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. జర్నలిస్టులు దారి తప్పితే సమాజానికే ప్రమాదకరమన్నారు. యాజమాన్యాలు ఒత్తిడి చేసినా వృత్తిలో నిఖార్సయిన జర్నలిస్టులు ఇంకా పనిచేస్తూనే ఉన్నారన్నారు. రాజకీయ పార్టీల ఒత్తిళ్లతో యాజమాన్యాలు ఆంక్షలు పెట్టినా మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్న జర్నలిస్టులు ఎంతో మంది ఉన్నారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పత్రికల పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణలో నిజాం రజాకార్ల దౌర్జన్యాలను వెలుగులోకి తీసుకొచ్చి ప్రజల్ని చైతన్యపరచడంలో పత్రికలు ముందున్నాయన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించినా, కరోనా లాంటి మహమ్మారి కరోలనృత్యం చేసినా సామాజిక బాధ్యతగా జర్నలిస్టులు చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. సోషల్ మీడియా పెనుసవాల్‌గా మారిన వేళ విశ్వసనీయతతో పత్రికల స్థానం చెక్కు చెదరలేదు. తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో జర్నలిస్టులు ఎంతో సహకరించారని వారి రుణం మరిచిపోనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణలోనూ మంత్రిగా పనిచేసే అవకాశం దక్కింది. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడమే నా రాజకీయ లక్ష్యం, ఆ దిశగా సాగుతున్న తన ఎదుగుదలలో జర్నలిస్టులపాత్ర మరువలేనిదన్నారు. జర్నలిస్టుల పట్ల సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో సానుకూలంగా ఉన్నారన్నారు. జర్నలిస్టుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ బాధ్యులు వంశీ మాట్లాడుతూ ఏజెన్సీలో తమ ట్రస్ట్ చేస్తున్న సేవలకు జర్నలిస్టుల సహకారంతో ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరిసైదుబాబు, నాయకులు సాధు రమేష్‌రెడ్డి, పాలేపు వెంకటరమణ,తుపాకుల ఎలగొండ స్వామి, ప్రముఖ వస్త్ర వ్యాపారి గుర్రం ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాలను పెంచాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్20 – ప్రభాతవార్త:**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల సంఖ్యను పెంచాలని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి సులోచన అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఇంటర్‌విద్య కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారి మాట్లాడుతు కళాశాలల్లో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని, బోదన, బోదనేతర సిబ్బంది సమయపాలనను పాటించాలన్నారు. విద్యార్థులకు నీట్, ఈఏపీసెట్ తదితర పోటీ పరీక్షలకు తర్ఫీదునివ్వాలన్నారు.

# గార్లపాడు ప్రాథమిక పాఠశాల పున: ప్రారంభం

*బోనకల్, జూన్ 20, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గార్లపాడులో ప్రాథమిక పాఠశాల గత పది సంవత్సరాలుగా కొన్ని కారణాల వలన మూసివేశారు. అక్కడి విద్యార్థులు గోవిందాపురం పాఠశాలకు మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లుతున్నారు. ప్రయివేటు వాహనాల్లో చాలా ఇబ్బందులు పడుతూ పిల్లలను తల్లిదండ్రులు పంపిస్తున్నారు. అది గమనించిన అదే గ్రామానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ మధిర నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంధం వంశీ మే 20 కలెక్టర్ గౌతమ్‌కి వినతి పత్రం అందజేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ పాఠశాల రీ ఓపెన్ చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొన్ని రోజులు నుంచి సిఆర్‌పి షేక్ మహబూబాబ్




పాషా, గ్రామస్తులు, గ్రామ కార్యదర్శి సాయంతో పిల్లల్ని, వారి తల్లిదండ్రుల్ని కలిసి వారికి అవగాహన కల్పించారు. పిల్లలు పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేశారు. దీనిలో భాగంగా జిల్లా సెక్టోరియల్ అధికారి రామకృష్ణ గురువారం రీ ఓపెన్ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు, మండల ఎంపిడిఓ లకావత్ రాజు, మండల నోడల్ అధికారి పుల్లయ్య, మండల పంచాయతీ అధికారి వివిఎస్.శాస్త్రి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.నాగేశ్వరరావు, సిఆర్‌పి షేక్ మహబూబ్ పాషా, ఉపాధ్యాయులు బి. వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ మూసేసిన పాఠశాలను రీ ఓపెనింగ్ చేయించిన గంధం వంశీని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ దారెల్లి అరుణ, ఆశా వర్కర్ కనకపూడి అలివేలు, మోదుగు బెన్ని, గంధం ఆనంద్, పంచాయతీ కార్యదర్శి కె.నాగేశ్వరరావు, జర్నలిస్టు రామచంద్రరావు, కేతినేని పుల్లయ్య, కేతినేని నర్సారావు, దారెల్లి జయరాజు, కోటేశ్వరరావు, కార్తీక్, రఘు, సిద్దు, కమల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ వితరణ

*వైరా, జూన్20,ప్రభాతవార్త:*

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో లయన్ గంగవరపు కిషన్‌రాయ్ పుట్టినరోజు సందర్భంగా వైరా రూరల్ మండలం పాలడుగు గ్రామానికి చెందిన మోదుగు మణికి కుట్టుమిషన్ అందించారు. ఈ కార్యక్రమానికి జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ కుట్టుమిషన్ అందించడం ద్వారా మహిళలకు జీవనోపాధి కలుగుతుందని, నిరుపేదలు, మహిళలు ఆదుకోవడంలో క్లబ్‌లు అన్నివేళలా ముందుంటాయని తెలిపారు. క్లబ్‌ల ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లాలో మల్టిపుల్‌లోనే మంచి గుర్తింపు లభించిందని అన్నారు. జీవనోపాధి కోసం మహిళలకు ఇతోధికంగా కుట్టుమిషన్ అందిస్తున్నామని తెలిపారు. అనంతరం గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు గంగవరపు కిషన్‌రాయి పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి




శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోటకూర శ్రీకాంత్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, అక్షర శిరి, చిన్న శ్రీను, లయన్ ఐహాస్పిటల్, సిబ్బంది పాల్గొన్నారు

# గిరిజనులకు ఇచ్చిన హామీల అమలు కొరకు ఉద్యమాలు

*వైరా, జూన్20,ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు కొరకు త్వరలో రాష్ట్రస్థాయి ఉద్యమాలను నిర్వహిస్తామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్‌నాయక్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా పట్టణంలోని పరుచూరి ఫంక్షన్ హాల్ నందు గురువారం బానోత్ బాలాజి అధ్యక్షతన గిరిజన సంఘం రాష్ట్రస్థాయి ప్రాంతీయ శిక్షణా తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. సంఘం జెండాను సీనియర్ నాయకులు గుగులోతు పంతునాయక్ ఆవిష్కరించారు. అమరజీవి గుగులోతు ధర్మానాయక్, భూక్యా జగ్యినాయక్‌లకు సంతాపం ప్రకటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ తరగతులకు ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్‌నాయక్, ఖమ్మం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్.శ్రీరామ్‌నాయక్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం గతంలో అనుసరించిన గిరిజన వ్యతిరేక విధానాల వలన అత్యధిక గిరిజన పార్లమెంటు స్థానాల్లో గిరిజనులు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. అడవులు, అటవీ సంపదను కార్పోరేట్లకు కట్టబెడుతూ తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 ను



ఉపసంహరించుకోవాలని, తెలంగాణలో ఏర్పాటు చేసిన గిరిజన యూనివర్శిటీలో 80% రిజర్వేషన్లు గిరిజనులకు కేటాయిస్తూ పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని, తెలంగాణలో గిరిజనులకు 6 నుండి 10 శాతానికి పెంచిన రిజర్వేషన్ జీవో 33ను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలుకు కార్యచరణ చేపట్టడానికి తక్షణం గిరిజన శాఖ మంత్రిని నియమించాలని, లేకపోతే ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మైదాన ప్రాంతం జిల్లాల్లో ఐటిడిఏలను ఏర్పాటు చేయాలని, ట్రైకార్ సంస్థను మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ తీసుకున్న నిర్ణయం ప్రకారం విధివిధానాలు రూపొందించి గిరిజన నిరుద్యోగులు పెట్టుకున్న దరఖాస్తులన్నింటికి 90% సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని, తండాల గ్రామపంచాయతీలకు రెవెన్యూ హోదా ఇవ్వడంతో పాటు తండాల అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్లపై త్వరలోనే అన్ని గిరిజన సంఘాలతో కలిసి ఐక్య కార్చచరణ



చేపడతామని తెలిపారు. భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వర్షాకాల సీజన్ ప్రారంభమైన నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న పోడుభూముల హక్కు పత్రాలను పంపిణీ చేయడానికి కార్యచరణ రూపొందించాలని, పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనులపై దాడులు ఆపాలని అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. శిక్షణా తరగతుల సందర్భంగా గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులోతు ధర్మానాయక్, భూక్యా జగ్యానాయకులకు హాజరైన ప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బానోతు బన్సీలాల్, భూక్యా జ్యోతి, భూక్యా కృష్ణనాయక్, వాంకుడోతు అమర్‌సింగ్, కునుసోత్ షణ్ముఖ్, బానోతు వెంకన్న, మాలోతు కిషన్, గుగులోతు వంతునాయక్, భూక్యా శ్రీనివాసనాయక్, బానోతు మధు, భూక్యా విజయ, ఎస్.అశ్వని, భూక్యా కృష్ణ, బానోతు హరిచంద్, అజ్మీర శోభన్‌నాయక్, బానోతు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

*కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల షెడ్యూల్డ్ కులముల బాలుర వసతి గృహంలో 3వ,తరగతి నుండి 10వ.తరగతి వరకు (తెలుగు,ఇంగ్లీష్) మీడి యంలో ప్రవేశం కొరకు విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి జె.వేణు గురువారం తెలిపారు.అడ్మిషన్ల ప్రక్రియ కూడా ప్రారంభమైందని అన్నారు.ప్రతి సంవత్సరం 10వ,తరగతిలో 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించడం జరిగిందని తెలిపారు.ఉచిత విద్య,వసతి, నాణ్యమైన భోజనం లభిస్తుందని తెలిపారు.

హాస్టల్‌లో ప్రవేశం పొందగోరు విద్యార్థులు ఆధార్‌కార్డు జిరాక్స్, 4పాస్ ఫోటోలు, కులము, ఆదాయ ధృవీకరణ పత్రం, టీసీ జిరాక్స్ వెంట తీసుకొని రావాలని కోరారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ మేరకు మండల వ్యాప్తంగా ముమ్మరంగా ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పూర్తి వివరాల కోరకు.... 9492309964 ను సంప్రదించాలని ఆయన కోరారు.

# నేరాలు-దారుణాలు

## భట్టికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

*బోనకల్, జూన్ 20, ప్రభాతవార్త*



చింతకాని మండల పర్యటనలో భాగంగా బోనకల్ గుండా వెళ్లుతున్న డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ మండల నాయకులు స్వాగతం పలికారు. సీనియర్ పాత్రికేయులు తేనే వెంకటేశ్వర్లు, రేగళ్ల శ్రీనివాస్‌లు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, పిసిసి కార్యదర్శి పైడిపల్లి కిశోర్, వైస్ ఎంపిపి గుగులోత్ రమేష్, భూక్యా సైదానాయక్, బాగం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణా మాత్రలు పంపిణీ

*బోనకల్, జూన్ 20, ప్రభాతవార్త*



జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవాన్ని బోనకల్ పాఠశాలలో గురువారం నిర్వహించారు. 1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు వార్మ్ ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా అంగన్‌వాడీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవాన్ని భారత ప్రభుత్వం ప్రారంభించింది. దీనిలో భాగంగా గురువారం బోనకల్ ప్రాథమిక పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో నులిపురుగుల నివారణా మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన తహసీల్దార్ అనిశెట్టి పున్నమి చందర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ప్రభుత్వం ప్రతిఏటా నులిపురుగుల మాత్రలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ స్రవంతి, మండల వైస్‌ఎంపిపి గుగులోత్ రమేష్, సిహెచ్ఓ శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ ప్రజావేదిక

*వైరా, జూన్20,ప్రభాతవార్త:*

ఎంపిడివో కార్యాలయంలో మండలంలో నాలుగు కోట్ల రూపాయలతో చేపట్టిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ




ప్రజావేదిక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శిరీష సామాజిక తనిఖీ ఆడిట్ అధికారులు పాల్గొన్నారు. మండలంలోని 20 గ్రామాల్లో ఉపాధిహామీ పనుల్లో జరిగిన అభివృద్ధిపై సోషల్ ఆడిట్ అధికారులు మండలస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఏ అడిషనల్ పిడి శిరీష గ్రామాల వారీగా జరిగిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని అన్నారు. వాటితో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాలు, వైకుంఠదామాలు, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందిన అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు, సోషల్ ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

## గురుకులం విద్యార్ధినికి సీటు కేటాయించకపోవడం విడ్డూరం

*కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*

సాతానిగూడెంకు చెందిన దొంగల నాగేశ్వరరావు కూతురు రెబ్బవరం బీసీ గురుకులం హాస్టల్‌లో 10వ,తరగతి చదువుకున్నది.విద్యార్ధిని ఉదయశ్రీ 9.2మార్కులు సాధించడం జరిగింది.ఎస్సీ అభివృద్ధి శాఖ ద్వారా ఎంపిక చేసిన కార్పోరేట్ జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ధరఖాస్తు చేసుకున్న సీటు కేటాయించకపోవడం దురదృష్టకరం.పేదవాళ్ళు చదువుకోవడానికి చదువు అందని ద్రాక్ష అయ్యింది.అధికారులు స్పందించి తమ కుమార్తె కున్యాయం చేయాలని తల్లిదండ్రులు గురువారం కోరారు.




## స్పాట్ అడ్మిషన్‌ల ధరఖాస్తులు స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*

2024 –2025 విద్యాసంవత్సరంకు గాను తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల (బాలురు) డిగ్రీ కళాశాల మణుగూరు, మిట్టగూడెం నందు ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు స్పాట్ అడ్మిషన్‌ల ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు భద్రాద్రికొత్తగూడె జిల్లా కలెక్టర్ మరియు ఇంచార్జ్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి జితేష్ వీ.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల నుంచి ధృవీకరణ పత్రాలు నేరుగా కళాశాలలో విద్యార్థుల నుంచి తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పైన తెలిపిన విధంగా ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు తదుపరి మెరిట్ జాబితా ఈ నెల 25వ తేదీ నాడు ప్రకటించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఇతర వివరాలకు కొరకు 7901097698,7989243996 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని గురుకులం ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ వెంకటేశ్వరరాజు కోరారు.

## డయాలసిస్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### -భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



చర్ల సీహెచ్‌సీలో మంజూరైన డయాలసిస్ కేంద్రం ఏర్పాటు పనులు త్వరగా పూర్తి చేయాలని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా ఆసుపత్రుల అధికారి డా.రవిబాబు, ఆరోగ్య శ్రీ జిల్లా మేనేజర్ శ్రీనివాస్, ఆరోగ్య శ్రీ టీం లీడర్ హరిప్రసాద్‌తో ఎమ్మెల్యే సమావేశం అయ్యి చర్చించారు. ఏజెన్సీ ప్రాంతమైన చర్ల, పరిసర మండల ప్రజలకు డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయడం పట్ల శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావుకు నియోజకవర్గ ప్రజల అభినందనలు వెల్లువెత్తాయి.

## నులి పురుగుల రహిత సమాజానికి కృషి చేయాలి

### -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

*భద్రాచలంటౌన్,జూన్20, ప్రభాతవార్త :*

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 19 సంవత్సరాలు నిండిన విద్యార్థులందరికి అల్బెండజోల్ టాబ్లెట్‌లను అందించాలని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం గురుకుల బాలికల పాఠశాలలో బాలికలకు అల్బెండజోల్ టాబ్లెట్‌లను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. నులిపురుగుల రహిత సమాజానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమం ఆవశ్యకతను తెలిపారు. ఈ టాబ్లెట్‌లు వేసుకోకపోతే విద్యార్థుల్లో రక్తహీనత సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వ్యాధుల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.చైతన్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పునఃర్జన్మ నిచ్చేది రక్తదానం మాత్రమే

### -రెడ్‌క్రాస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్‌కాంతారావు

### -ఎస్‌బీఐ రీజనల్ సెక్రటరి ఎం.మల్లారెడ్డి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైద్రాబాద్ సర్కిల్ యూనియన్ డే సందర్భంగా ఎస్‌బీఐఎస్‌యూహెచ్‌సీ కొత్తగూడెం రీజియన్ ఆధ్వర్యంలో తలసేమియా, సికిల్‌సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం గురువారం భద్రాచలంలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. శిభిరంలో 12 మంది యూనియన్ సభ్యులు, ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సంరద్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. తలసేమియా, సికిల్ అనీమియా పిల్లల కోసం రక్తదానం ఏర్పాటు చేసినందుకు యూనియన్ ఉద్యోగస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏజెన్సీలో చాలామంది తలసేమియా, సికిల్‌సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు సరైన సమయంలో రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న మస్యంలో మీరందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి అండగా నిలిచారని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మన ఇచ్చే ఏకైక గొప్పదానం రక్తదానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజనల్ మేనేజర్ సెక్రటరి ఎం.మల్లారెడ్డి, యూనియన్ సభ్యులు చర్ల రోడ్డు బ్రాంచ్ మేనేజర్ ఎస్.మణికంఠ రాజేష్, వై.రాజేష్, ఎం.రమేష్. కే.నరేష్, బీ.వరుణ్, పీ.శివరామకృష్ణ, ఏ.ఉమేష్‌కుమార్, కే.పుష్ప, ఎం.అశోక్‌బాబు, డీ.రామకృష్ణ డీ.వెంకటరామయ్య, మెడికల్ ఆఫీసర్ ఏ.చంద్రప్రసాద్, సూర్యనారాయణ, మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి, బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ ఆదినారాయణ, చందు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించాలని ఎమ్మెల్యేకు వినతి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు వారి సమస్యలపై గురువారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు 4 నెలలుగా జీతాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని, త్వరగా వేతనాలు వచ్చే విధంగా అధికారులతో మాట్లాడి కృషి చేయాలని ఆ వినతిపత్రంలో కోరగా .. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సత్వరమే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు పీ.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోడుసాగుదారులపై ఫారెస్టు అధికారుల దాడులు ఆపాలి

### -ఐటిడిఏ ముందు సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ధర్నా

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*




ఎన్నో ఏళ్ళుగా పోడు కొట్టుకుని జీవిస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు సాగుదారులపై ఫారెస్టు అధికారుల దాడులు ఆపాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఏపీవో డేవిడ్‌రాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి గౌనీ నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ఎస్కే ఉమర్‌లు మాట్లాడుతూ .. హరితహారం పేరుతో ఉంచుకున్న భూమిని తిరిగి ఇవ్వాలని ఆదివాసీ గ్రామాల్లో ఫారెస్టు అధికారుల దాడులు ఆపాలని, వేరే గ్రామాలలో ప్రకృతి వనం పేరుతో తీసుకున్న భూములను తిరిగి ఇవ్వాలని పోడు సాగుదారులపై నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే నూతన ప్రభుత్వం పోడు భూముల సమస్య ను పరిష్కరించే విధంగా చొరవ చూపాలని కోరారు. ఈ ధర్నాలో ఆ పార్టీ జిల్లా డివిజన్ నాయకులు కే.సారంగపాణి, పొడుగు నరసింహారావు, కుంజా కృష్ణ, ముసలి సతీష్, ముత్యాల సత్య నారాయణ, వీరమల్ల ఉమా, సోమ వినోద్, బుర్ర సమ్మక్క, నాగమణి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

### -కేసు నమోదు చేసిన ఎస్సై విజయలక్ష్మి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో ప్రతి రోజు ఇసుక అక్రమ రవాణాదారులు ట్రాక్టర్‌ల ద్వారా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు గురువారం రాజుపేట వైపు నుంచి టౌన్ వైపుకు ఇసుకతో వస్తున్న టీఎస్04ఈఎఫ్0024 అనే నెంబర్ గల మహీంద్ర ట్రాక్టర్‌ను పట్టణ ఎస్సై విజయలక్ష్మి అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సీపీయం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

సీపీయం పార్టీ బూర్గంపహాడ్ మండల రాజకీయ శిక్షణ తరగతులు మండల కేంద్రంలో గురువారం జరిగాయి. రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని పార్టీ విశిష్టత క్లాస్ చెప్పారు. ఉదయం, సాయంత్రం పార్టీ నిర్మాణం కర్తవాలు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏ.జే.రమేష్ వివరించారు. ఈ దేశంలో సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేదని, వ్యవసాయ కార్మికులు రైతులు కార్మిక వర్గంపై పెద్ద ప్రమాదం ముంచుకొస్తుందని, అందుకు నిరంతరం ప్రజల తరుపున సీపీయం పార్టీ కార్యకర్తలు, నాయకులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్‌గా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు వ్యవహరించగా పాపినేని సరోజన, భయ్యా రాము,ఎస్కే అభిధా, అజయ్‌కుమార్, పీ.రామనాథ, రాయల వెంకటేశ్వర్లు, కనకం వెంకటేశ్వర్లు, గుంటుక కృష్ణ, నిమ్మల అప్పారావు, పాండవుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం...

## రూ. 21,25కోట్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**చింతకాని, జూన్ 20, (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాకుండా వారు ఆశించిన చిరకాల వాంఛలి నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ



మాత్యులు మల్లు భట్టి విక్రమార్క గురువారం పేర్కొన్నారు. మండల పరిధిలోని నాగులవంచ, తిమ్మినేనిపాలెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఏచశారు. నాగులవంచ నుండి తిమ్మినేనిపాలెం వరకు రూ. 6కోట్ల 75లక్షలు, నాగులవంచ నుండి పోలంపల్లి వరకు రూ. 5కోట్ల 50లక్షలు మొత్తం 21కోట్ల 25లక్షలు పంచాయితీరాజ్ నిధులతో నిర్మించిన



బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాగులవంచలో ఆయన మాట్లాడుతూ..... గ్రామాల సమగ్ర అభివృద్ధికై అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. నిధుల కొరత ఉన్న రాష్ట్ర ప్రజలను సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అభయహస్తం 6గ్యారంటీలలో భాగంగా ఇచ్చిన హామీలు మేరకు అభివృద్ధి పనులను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో వ్యవసాయం, నిరుద్యోగం, ఉపాధి కల్పన, సాగునీటి కల్పన అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హాయాంలో రాష్ట్రంలో అవినీతి, అసమర్థత పాలనతో రాష్ట్రం వెనకబడిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. రైతులకు అన్ని విధాల చేయూత అందిస్తూ వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్తామని రైతులకు హామీ ఇచ్చారు. శంకుస్థాపనకు విచ్చేసిన మల్లు భట్టి విక్రమార్కకు మండల ప్రజలు ముఖ్యంగా మహిళలు బ్రహ్మరథం పట్టారు. మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన ధరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్,



ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, వివిధ శాఖల జిల్లా మండల అధికారులు, డీసీసీ అద్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, పార్టీ మండల అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మండల నాయకులు మదుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, బందెల నాగార్జున, కన్నెబోయిన గోపి, షేక్ అబ్దుల్, వంగూరి రమేష్, కూరపాటి రాము, ఇసుకుళ్ళ దివాకర్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ముజామిన్ ఖాన్

**చింతకాని,జూన్ 20, (ప్రభాతవార్త):**

చింతకాని ప్రజలు రాబోయే సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజామిన్ ఖాన్ గురువారం పేర్కొన్నారు. మండల పరిధిలో ఆయన పర్యటిస్తూ ప్రతి కార్యాలయాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేషనల్ డి వార్మింగ్ డేను మండలంలో అన్ని గ్రామాలలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడీ, కాలేజీలలో 1 నుంచి 19సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ టాబెట్లు



400 ఎంజి పంపిణీ చేయాలని వైద్యాధికారులను కోరారు. మండలంలో ఇప్పటి వరకు మొత్తం పిల్లలు 6589కి గాను 6514వ పంపిణీ చేయడం జరిగిందని వైద్య అధికారి షేక్ అల్తాఫ్ తెలిపారు. మెడిసిన్ అందని పిల్లలకు మా పప్ కార్యక్రమం కింద ఈ నెల 27వ తేదీన గుర్తించి వేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమం మండల వైద్యాధికారి డా!! అల్తాఫ్ పర్యవేక్షణలో మండలంలోని సీతంపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించినారు. మండలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించనైనదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశాలు, ఏఎన్ఎంలు మండలంలోని పీడీఎంఓస్ సూపర్‌వైజర్లు వీరేందర్, కృష్ణారావు, పండరీబాయి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ధరణి సమస్యలను పరిష్కరించేలా చేస్తా: కలెక్టర్

**చింతకాని,జూన్ 20, (ప్రభాతవార్త):**

చింతకాని పెండింగ్ ధరణి సమస్యలను పరిష్కరించేలా చేస్తానని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ గురువారం పేర్కొన్నారు. చింతకాని మండల తహశీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దరణి పెండింగ్ ధరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్ల పకడబ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం చింతకాని ప్రాథమిక



ఆరోగ్య కేంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న మందులు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చింతకానిలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎంత మంది పిల్లలు ఉన్నది, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నది... వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఆల్బండజోల్ మాత్రలు రక్తహీనత నుంచి కాపాడతాయి

**మధిరరూరల్, జూన్ 20, (ప్రభాతవార్త):**

ఆల్బండజోల్ మాత్రలు రక్తహీనత నుంచి కాపాడటంతోపాటు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు తోడ్పతాయని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ పేర్కొన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మధిరలోని సీపీఎస్ హైస్కూల్, మధిర సుశీల కాలేజీలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆయురారోగ్యాలతో ఉండి మంచిగా చదువుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. తల్లిదండ్రులు ఆకాంక్షించిన విధంగా ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి విద్యార్థుల



భవిష్యత్ కోసం అహర్నిశలు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# వేలాదిమందికి ఉపాధి కల్పించిన మహావ్యక్తి రామోజీరావు



**మధిరరూరల్, జూన్ 20, (ప్రభాతవార్త):**

చిన్నకుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ వేలాదిమందికి ఉపాధి కల్పించారని, అనేక రంగాలని, అంశాలను ప్రభావితం చేసిన మహావ్యక్తి ఈనాడు గ్రూప్స్ అధినేత రామోజీరావు అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కొనియాడారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో రామోజీరావు సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లాది హనుమంతరావు, మార్నీడి పుల్లారావు, మేడేపల్లి రాణి, గద్దం రమేష్, గద్దల ప్రకాశరావు, యలమంచిలి శివ, ముళకలపల్లి విజయ్‌కుమార్, అంగడాల పార్వతీ, అనుమోలు సతీష్, వాసిరెడ్డి ఈశ్వరరావు, ఆశీర్వాదం, జి.భరత్, పాశం రామనాథం, వినుకొండ కృష్ణమూర్తి, కొర్లగంటి మాధవరావు, అంగడాల గోపి, పుట్టా భాస్కర్‌రావు, ఏసోబు, చట్టు వెంకటేశ్వరరావు, బి.రాయప్ప పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



**మధిరరూరల్, జూన్ 20, (ప్రభాతవార్త):**

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని జడ్పీఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నందూరి విజయశ్రీ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతులు అనంతరం పాఠశాలలో నూతనంగా చేరిన ఉపాధ్యాయులు వూట్ల శంకర్‌రావు, షేక్.లాల్‌అహ్మద్, పి.సమత, బొందిలి చైతన్యలకు గురువారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిని కాంక్షిస్తూ ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతుల్లో అన్ని ఖాళీలు నిండి పాఠశాలలు కళకళలాడుతున్నాయన్నారు. పాఠశాల పారిధిలోని నివాసితులందరూ వారి పిల్లలను తప్పక చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, షేక్.నాగూర్‌వలి, నర్సింహారావు, కొలగాని శ్రీనివాసరావు, విజయలక్ష్మీ, జీవన ప్రశాంతి, గుర్రం శ్రీను, షంషాద్‌బేగం, రాజ్యలక్ష్మీ, భట్టాచార్య, రాజశేఖర్‌రావు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణ దినోత్సవం

**చర్ల, (ప్రభాతవార్త):**

చర్ల మండలంలోని సత్యనారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి డా.దివ్యనయన విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు తినిపించి కార్యక్రమంను ప్రారంభించారు. నులి పురుగులు సోకినప్పుడు ఏర్పడే ఇబ్బందులు, లక్షణాలు, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వి.రాజేశ్వరి, ఉపాధ్యాయులు డీపీఎంవో సత్యనారాయణ, హెచ్ఈవో బాబురావు, హెల్త్ అసిస్టెంట్‌లు విజయలక్ష్మి, వేణు, ఆశా అనూష తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత ప్రయాణం అందని ద్రాక్షలా తయారైంది



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన ఆర్టీసీ ఉచిత ప్రయాణం మహిళలకు అందని ద్రాక్షలా తయారైందని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆరోపించారు. లక్ష్మీనగరం గ్రామం వద్ద ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణాలు చేయుటకు సిద్ధమైన విద్యార్థులు, మహిళలు బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నారని వెంకటాపురం నుంచి భద్రాచలం తిరుగు ప్రయాణంలో నడుస్తున్న అద్దె బస్సులు లక్ష్మీనగరం బస్టాండ్ వద్ద ఆపకుండా వెళ్ళిపోతున్నారని దీంతో మహిళా ప్రయాణికులు అసహనానికి గురవుతున్నారని ఆయన అన్నారు. ఎంతో విలువైన సమయం వెచ్చించి బస్సులో ప్రయాణిద్దామని అనుకునే మహిళా ప్రయాణికులకు బస్సులు ఆపకుండా వెళ్ళడంతో నిరుత్సాహానికి గురవుతున్నారని ఆయన తెలిపారు. భద్రాచలం -వెంకటాపురం ప్రధాన రహదారిపై అదనపు సర్వీసులు నడపాలని మండల కేంద్రమైన లక్ష్మీనగరం వద్ద ప్రతీ బస్సు ఆగేలా చర్యలు చేపట్టాలని ఆయన ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ విషయంపై ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురువారం బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ నిర్వహించారు. కాగడ హారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు బాబా వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వీటీవీ రమణరావు, ఆలయ కమిటీ సభ్యులు కెల్లా వేణుగోపాల్, కెల్లా శేఖర్, బైరెడ్డి జయవెంకటరమణ, ప్రకాష్, శ్రీరాములు, సూర్యారావు, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు, బదిలీలు చేపట్టాలి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సుదీర్ఘంగా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బందికి ప్రమోషన్‌లు, బదిలీలను చేపట్టాలని పలువురు ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో భోజన విరామ సమయంలో పాఠశాల ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. స్కూల్ అసిస్టెంట్‌లు, లాంగ్వేజ్ పండిట్‌లకు అప్‌గ్రేడ్ ప్రమోషన్‌లు కల్పించాలని, ఖాళీగా ఉన్న అన్ని క్యాడర్‌లు అర్హత కలిగిన వారితో భర్తీ చేయాలని, ఉపాధ్యాయులు ఒకే చోట సుదీర్ఘంగా పనిచేయడం వలన మానసిక ఒత్తిళ్ళకు గురవుతున్నారని, గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షుడు కారం సర్వేశ్వర్‌రావుదొర, ఉపాధ్యాయులు లక్ష్మణ్‌రావు, సత్యనారాయణ, హరికృష్ణ, అనసూయ, ప్రేమ్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, ఆంజనేయులు, కళ్యాణి, లప్మతి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం కోసం నులి పురుగులను నిర్మూలిద్దాం



కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:

నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నెల్లూరి చందన, డాక్టర్ జి.శిరీష, ఏవో బి.తారాదేవి పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నివారణ దినంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు గురువారం ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం కోసం నులి పురుగులను నిర్మూలిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సుధారాణి, హెచ్ఈవో బి.దూప్‌సింగ్, ఎఎన్ఎం ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్ జి.తిరుమలయ్య, హెచ్ఎలు ఏ.శైల, రమేష్, మ్యాట్రిన్ బి.వసంత, ఆర్ఐ నక్రు నాయక్, సెర్ప్ సిసి పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ఎగ్జిట్ ఏర్పాటుకు ఫలించిన తుమ్మల కృషి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే, రైతులు



సత్తుపల్లి, జూన్ 20,ప్రభాతవార్త:

ఖమ్మం టూ దేవరపల్లి వరకు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ ) గ్రీన్ ఫీల్డ్ హైవే పచ్చటి పొలాల మధ్య 163 కి.మీటర్ల మేర నిర్మిస్తున్న ఈ హైవే రోడ్డుకు వేంసూరు వద్ద మరియు కల్లూరు మండలం లింగాల వద్ద రెండు ఎగ్జిట్‌లు కావాలని పై మండలాలకు చెందిన రైతులు, ప్రజలు రాష్ట్ర వ్యవసాయ సహకార మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి పలు మార్లు తీసుకెళ్లడం జరిగింది. రైతులు మరియు గ్రామస్తుల కోరిక మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ ఉపరితల రవాణా మాత్యులు నితిన్ గడ్కరి దృష్టికి తీసుకెళ్లి పైన తెలిపిన రెండు ప్రాంతాల్లోని గ్రీన్ ఫీల్డ్‌హైవేకు ఎగ్జిట్ దారిని జాతీయ రహదారుల నిర్మాణ సంస్థ ఆదేశాలు జారీ చేసింది. సత్తుపల్లి టూ విజయవాడ వెళ్లే రహదారి మధ్యలో వేంసూరు వద్ద మరియు కల్లూరు టూ మధిర వెళ్లే లింగాల వద్ద ఈ రెండు చోట్ల ఎగ్జిట్‌ను మంజూరు చేస్తూ కేంద్ర ఉపరితల రవాణాశాఖ నుండి ఆదేశాలు రావడం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలించిందని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ గురువారం విలేకరులకు తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ప్రాంత ప్రజల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎప్పటి నుండో ఈ గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఎగ్జిట్ కావాలనే కోరిక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేసినందుకు ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా పై రెండు ప్రాంతాలలో ఎగ్జిట్‌కు అనుమతులిచ్చేందుకు కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, వేంసూరు మండల నాయకులు వెల్లి జగన్మోహన్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, వై. సత్యం, కల్లూరు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షిరిడి సాయిబాబా మందిరం వార్షికోత్సం

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త20:

పట్టణంలోని 12వ వార్డులో ఉన్న జేకే హరిహర క్షేత్రాలయంలోని నెలకొల్పిన శ్రీ శిరిడిసాయిబాబా మందిరం 21వ వార్షికోత్సం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత ప్రత్యేక పూజలు, మంగళహారతులు, వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ దంపతులు సిలివేరి సత్యనారయణ, అనిత, తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నూతన కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:

ఖమ్మంజిల్లా నూతన కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ముజమ్మిల్ ఖాన్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఆయనను సన్మానించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా ఇప్పటి వరకు పని చేసిన విపి. గౌతమ్ ఇటీవల బదిలీ అవడం వల్ల ఆయన స్థానంలో ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా ముజమ్మిల్‌ఖాన్‌ను ప్రభుత్వం నియమించడం జరిగింది. ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాఘమయి కలిసి కలెక్టర్ ఖాన్‌ను శాలువాతో సత్కరించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

## భద్రాద్రి కలెక్టరును కలిసిన జీఎం ఆనంద్



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త20:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ కలెక్టరేట్‌లోని అయన గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అయనకుపుష్పగుచ్ఛం అందజేశారు. ఇల్లందు ఏరియా సింగరేణి సంస్థ పనితీరు ఇక్కడ ఉన్న గనులకు సంబంధించిన వివరాలను అయకు తెలిపారు. అనంతరం అయనకుసాలువా, పూల మొక్క ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయన వెంట అధికారులు మల్లయ్య, శివవీరకుమార్ తదితరులు ఉన్నారు.

## ఇఫ్టూ రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త20:

ఈ నెల 23న మహబూబాద్‌లో జరిగే ఇఫ్టు రాష్ట్ర స్థాయి సదస్సుకు సంధించిన వాల్ పోస్టర్స్ గురువారం అసంఘం బాధ్యులు ఆవిష్కరించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన 29 చట్టాల రద్దు, నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకోని రావాలనే నిర్ణయాన్ని పూర్తిగావ్యతిరేకిస్తున్నట్లు వారు తెలిపారు. పోరాటం చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను, చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేసి కార్పొరేట్ సంస్థలకు మేలుచేయాలని చుస్తుందన్నారు. దీన్ని అడ్డుకునేందుకు పోరాటం చేయాల్సి సమయం వచ్చిందన్నారు. దీని దృష్ట్యా మహబూబాద్‌లో జరిగే ఈ సదస్సును విజయవంతంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జే సీతారామయ్య, రాజుద్దీన్, శ్రీనువాస్, ఉపేందర్, చారీ, మహేందర్, సాయి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి: ఎమ్మెల్యే జారె

## ఆరోగ్యాన్ని మించిన ఆస్తి మరొకటి లేదు "

*దమ్మపేట రూరల్, (ప్రభాతవార్త :*
విద్యార్థులు చక్కని పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంతో ఉన్నప్పుడే ఆస్తులు సంపాదించినదానికన్నా ఎక్కువని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో ఆనందంగా జీవించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ విద్యార్థులకు సూచించారు.



గురువారం మండలంలోని పలు గిరిజన పాఠశాలలను సందర్శించారు. అంతకంటే ముందుగా జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా స్థానిక గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రాంగణంలో జాతీయ ఒలింపిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒలింపిక్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ నెల 23 న జరిగే ఇంటర్నేషనల్ ఒలింపిక్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా ఏర్పాటుచేసిన ఒలింపిక్ డే 2కె రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న 5 మండలాలలో ఒలింపిక్ అసోసియేషన్ తరపున క్రీడా నైపుణ్యతను పెంపొందించడానికి స్పోర్ట్స్ అథారిటీ మహేందర్ కృషి మరువలేనిదన్నారు.



విద్యార్థుల లో దాగిఉన్న క్రీడా సృజనాత్మక శక్తిని వెలికితీసే కార్యక్రమంలో భాగంగా ఈ నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం మన అదృష్టంగా భావించాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉన్న రోజుల్లోనే మహేందర్ సూచనలు పాటించేవారమని, ఇప్పుడు ఎంఎల్ఏ గా ఈ క్రీడా జ్యోతిని పట్టుకొనే అరుదైన అవకాశం లభించిందని అన్నారు. ఒలింపిక్ రన్ ప్రారంభించగానే సరిపోదని, అది విద్యార్థులందరినీ ప్రభావితం చేసేలా ప్రతి వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. ఈ నియోజకవర్గంలో అతి త్వరలోనే మినీ ఇండోర్ స్టేడియం ప్రారంభం కానున్నదన్నారు.

జాతీయ నులిపురుగుల దినోత్సవంలో అంకంపాలెం, దమ్మపేట గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులతో జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమానికి ఎంఎల్ఏ జారె ఆదినారాయణ ముఖ్యఅతిథులగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాలించాలని అన్నారు. భోజనానికి ముందుగా కాళ్ళు చేతులు సబ్బుతో శుభ్రపరుచుకోవాలన్నారు. అంకంపాలెం పాఠశాలలో, గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు మట్టిలో ఆటలు ఆడుతూ, అదే చేతులతో భోజనం చేసినట్లైతే తీసుకున్న ఆహారం ద్వారా క్రిముల రూపంలో శరీరంలోకి వెళ్ళి ఆరోగ్యాన్ని హరించి వేస్తాయన్నారు. అందుకే మొదటి సంవత్సరం దాటిన నుండి 19 సంవత్సరాల వయస్సున్న ప్రతి ఒక్కరూ నులిపురుగుల మాత్రలు వేసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం ఒక్కసారైనా వాడాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్



దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు,సబ్బులు దుప్పట్లు, వంటి వాటిని ఎంఎల్ఏ ద్వారా అందించారు. కార్యక్రమంలో దమ్మపేట గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంధి, అంకంపాలెం ప్రధాన ఉపాధ్యాయులు తోలెం వెంకటేశ్వరరావు, సిబ్బంధి, మండల వైద్యాధికారి మణిదీప్, సూపర్‌వైజర్ రామారావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరరావు, కక్కిరాల రమేష్,చామర్తి గోపిశాస్త్రి, పగడాల రాంబాబు, పర్వతనేని ప్రసాద్, కందుల వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, కె.వి.సత్యనారాయణ,కాకా రమేష్, చిన్నశెట్టి యుగంధర్,తదితరులు ఉన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## పోలీస్ స్టేషన్‌లో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి



*దమ్మపేట రూరల్ ,జూన్ 20 ప్రభాతవార్త :*
స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుల స్వీకరణ కోసం, ఫిర్యాదులు ఇచ్చేవారికోసం కూర్చొనేందుకు తగిన షెడ్ ఏర్పాటుకు మరియు స్టేషన్ పరిదిలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించే బోర్డులను అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ త్వరలోనే ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. స్టేషన్ మొత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయికిషోర్ రెడ్డి పలు మౌలిక వసతుల కొరత ఉన్నట్లు గా ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించారు. అదేవిధంగా చెడువ్యసనాలకు యువత బానిస అవుతోందని, గుట్కా, పాన్‌పరాగ్, గంజాయి వంటి మాధక ద్రవ్యాలను వాడటంతో యువత చెడు మార్గంలో పయనిస్తుందని ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్ళారు. ఎంఎల్ఏ స్పందిస్తూ మత్తు పదార్థాల నిషేధంపై పోలీసులు తమ ప్రతాపాన్ని చేపాలని ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రమాదాలను కూడా అరికట్టడంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అందుకు అవసరమైన రేడియం ఇండికేటర్స్, హెచ్చరిక బోర్డులు, గంజాయి వంటి మత్తు పదార్థాలను వాడరాదనే హోర్డింగ్స్‌ను తక్షణమే ప్రతి పంచాయితీలో ఏర్పాటు చేసేవిధంగా కృషి చేయాలన్నారు. అందుకు అవసరమైన సహకారాన్ని తమవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



*దమ్మపేట, జూన్ 20 ప్రభాతవార్త:*
గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎఐటియుసి అనుబంధ గ్రామ పంచాయతీ కార్మికులు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. గురువారం ఎమ్మెల్యే జారెను మండలంలోని 31 పంచాయతీ గ్రామ కార్మికులు కలుసుకొని తమ గోడును వెలిబుచ్చారు. మల్టీపర్పస్ విదానం రద్దు చేయాలని, ఆరోగ్య భీమా కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని కోరారు. సమస్యలపై స్పందించిన జారె పరిష్కారంకు కృషి చేస్తానని అన్నారు.



## నులిపురుగు నివారణ దినోత్సవంలో పాల్గొన్న జారె





*అశ్వారావుపేట రూరల్, జూన్ 20 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో గురువారం నిర్వహించిన జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జారె ముందుగా పాఠశాల ఆవరణలో వైద్యశాఖ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగాలని సూచించారు. ఈ మాత్ర వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాందాస్, పాఠశాల హెచ్ఎం హరిత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పశువుల సంత వేలం పాట వాయిదా

*కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*
పండితాపురం శ్రీకృష్ణప్రసాద్ పశువుల సంత వేలం పాటను గురువారం సంత భవనంలో అధికారులు నిర్వహించారు. కనీస మద్దతు ధర రాకపోవడంతో సంత వేలం పాటను వాయిదా వేశారు.ముందుగా కనీస మద్దతు ధర ప్రకటించకుండా వేలం పాట ప్రారంభించడంతో రూ.10వేలు నుండి ప్రారంభమైన వేలంపాట రూ.1కోటి 30లక్షలకు భూక్యా వీరన్న పాడారు.కనీస ప్రభుత్వం మద్దతు ధర రూ.1 కోటి 84లక్షల 70వేలు 646లు రాలేదని అధికారులు సంత వేలం పాటను వాయిదా వేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కారేపల్లి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## సిఆర్‌టిల సమస్యలు పరిష్కరించాలని జారెకు వినతి



*దమ్మపేట, జూన్ 20 ప్రభాతవార్త:*
గత 15 సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు సిఆర్‌టిలు వినతిపత్రాన్ని అందజేశారు. గత నాలుగు నెలలుగా మాకు జీతాలు రావడం లేదని ప్రతీనెల మాకు జీతాలు వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌టిలు చరణ్, రవి శంకర్, రజని, సత్యవతి, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

*అన్నపురెడ్డిపల్లి, జూన్ 20, ప్రభాతవార్త*
జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. మొదట తహశీల్దార్‌కార్యాలయాన్ని సందర్శించిన ఆయన ధరణి పోర్టల్‌లోని సమస్యలపై తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్‌ను వివరాలుఅడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తును పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులంతాప్రజలకు అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు. అనంతరం ఎర్రగుంట జిల్లాపరిషత్ పాఠశాలను, కట్టుగూడెం ప్రాథమిక పాఠశాలలను సందర్శించి "అమ్మ ఆదర్శపాఠశాల్ల" పనులను పరిశీలించారు. పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.



# యోగాతో.. సంపూర్ణ ఆరోగ్యం

**నిరంత సాధన ఆవసరం నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త:**
శారీరక ,మానసిక,ఆధ్యాత్మిక సమతుల్యతలకు దోహదపడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ,మన ప్రాచీన భాతీయ ఋషులు,మహార్షులు, అందించిన వరప్రధాయిని యోగ. 'యమ, నియమ, ఆసన, ప్రాణయామ, ప్రత్యహార, ధారణ, ధ్యాన, సమాధి" యోగ అష్టాంగాలు. ప్రజానీకం సంపూర్ణ ఆరోగ్యం పొందేందుకు జూన్ 21న 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోనున్నారు.జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో, ఆయా కేంద్రాలలో యోగా శిక్షణలు నిర్వహించనున్నారు. 2014 సంవత్సరం సెప్టెంబరులో జరిగిన సర్వ ప్రతినిధి సమావేశంలో భారత ప్రధాని నరేంద్రమోది సూచన మేరకు ఇంటర్నేషనల్ యోగా డే ని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది.2015 నుండి ప్రతి సంవత్సరం జూన్21న ప్రపంచ యోగ దినోత్సవంగా జరుపుతున్నారు. వేద కాలానికి ముందే పుట్టిన యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సొంత మవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మనసు, శరీరం మనకు నచ్చిన విధంగా పనిచేయాలంటే వాటి రెండింటిని ఏక కాలంలో అదుపులో పెట్టాలి. అలా అనుకూలంగా మరల్చ గలిగే శక్తి కేవలం యోగాకి ఉంది. అందుకే యోగాభ్యాసం ఎంత్తైనా అవసరం దీనికి సులభమైన ఆసనాలు, ప్రాణయామం, సూర్య నమస్కారాలు లాంటివి అవసరం అవుతాయి. శ్వాసక్రియలో మనం పీల్చే గాలి పరిమాణం పెరిగితే జీవ కణాలకు ఆక్సిజన్ ఎక్కువగా అందుతుంది. తద్వారా జీవకణాలు శక్తివంతమవుతాయి. ప్రాణయామంతో పాటు శరీర కండరాలు కూడా బాగా బిగించటం చేతులు చేయటం ప్రక్రియతో అవి శక్తివంతం అవుతాయి.అలాగే శరీర భాగాలను పైకి క్రిందకు పక్కకు కదిలిస్తుండడం చేతన శక్తిని పొందుతాయి. ఆరోగ్యం కాపాడ బడుతుంది. అయితే యోగ సాధనలో సక్రమ ఫలితాల కోసం కొన్ని నియమాలను తప్పనిసరిగా పాటించాలి అవేంటంటే. ఉదయం పూట నిద్ర లేచిన వెంటనే కాలకృత్యాలు తీర్చుకోవాలి. మనస్సు ప్రశాంతంగా ఉన్నప్పుడు, శరీరం తేలికగా ఉందని తోచినప్పుడు మాత్రమే యోగాను అభ్యసించాలి. యోగాకే ముందు, వెనుక కనీసం రెండు గంట పాటు ఎలాంటి ఘన పదార్థాలు తీసుకోకూడదు.

సరిపడా గోరువెచ్చని నీటిని తాగి కొంత సమయం తరువాత అభ్యాసం మొదలుపెట్టాలి. ప్రాణాయామం చేసేటప్పుడు మరి కష్టంగా అనిపిస్తే ఆపడం మంచిది. యోగాసనాలు చేసేటప్పుడు సుదీర ్ఘంగా, లయబద్ధంగా నాసిక రంధ్రాలతో మాత్రమే శ్వాస పీల్చుకోవాలి.యోగా ప్రపంచానికి భారత దేశం అందించిన గొప్ప వరం. వందల వేల సంవత్సరాల క్రితమే కనుగొన్న ఆరోగ్య మార్గం. కానీ దాన్ని చాలా వరకు నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. మన సంస్కృతిలోని అన్ని అంశాల మాదిరిగానే యోగా కూడా మరుగున పడుతున్న సమయంలో యూఎన్ఓ యోగా ఔన్నత్యాన్ని గుర్తిస్తూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుతోంది. నాల్గవ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుతుందో.. ప్రముఖ యోగా గురువుల ప్రజలకు వివరించనున్నారు. యోగా అంటే కేవలం ఆసనాలు మాత్రమే. ఇది ఒక జీవన విధానం అనారోగ్యం లేని ,శరీరం తికమకలు లేని మనసు, సందేహాలు లేని బుద్ది సాధ్యపడినప్పుడే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యపడుతుంది. ఇదే యోగా లక్ష్యం. ప్రభుత్వ అండదండలు లేకుండా ఏ కార్యక్రమం ముందుకు సాగలేదు. ప్రభుత్వ ఆదరణ లేక చాలా కాలం పాటు యోగా అనాథలా మిగిలిపోయింది.ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవం జరిపేంతగా చొరవ చూపిన నేటి భారత ప్రభుత్వం తీరు అభినందనీయంగా చెప్పుకోవచ్చు.

శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యమే వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యం అని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచించింది. దీన్ని భారతీయ సంస్కృతి అనాదిగా నూటికి నూరుపాళ్లు నమ్ముతూ వచ్చింది. ఆ దిశలో సాగుతూ వచ్చింది కానీ.. మధ్యలో పాశ్చాత్య విధానాల ప్రభావంతో కొంత దారి తప్పినందుకు ఫలితాన్ని ఇప్పుడు దేశం యావత్తూ అనుభవిస్తోంది. చాలా రకాల జీవనశైలి అనారోగ్యాలు సమాజాన్ని నిర్వీర్యం చేసే పరిస్థితి దాపురించింది. ఇప్పుడు ప్రపంచమంతా తిరిగి వేదకాలపు యోగాశాస్త్రం వైపు చూస్తోంది. కేవలం యోగా మాత్రమే పూర్తి ఆరోగ్యాన్ని అందించగల సంజీవని అని అందరి ఆమోదం పొందుతోంది. అన్ని దేశాల ప్రజలు కుల మతాలకు అతీతంగా యోగా సాధనలో ఆనందాన్ని అందుకుంటున్నారు. ఆరోగ్యాన్ని సాధిస్తున్నారు. యోగ సాధన కేవలం శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాదు. ఆలోచనా విధానాన్ని చెప్పాలంటే పూర్తి జీవన విధానాన్ని మార్చేస్తుంది. శరీరంలోని అవయవాలన్నీ కూడా ఫ్లెక్సిబుల్‌గా మారుతాయి. కీళ్లు, నాడులు, కండరాలు అన్ని కూడా చురుకుగా తయారవుతాయి. శరీర అంతర్భాగాలు, రక్తనాళాలు అన్నీ ఉత్తేజితమవుతాయి. శరీరం పంచభూత నిర్మితం సూర్యుడు శక్తికి కేంద్రం ఈ సూర్య శక్తిని శరీరంతో అనుసంధాన పరుస్తూ మనస్సు, శరీరాలను ఉత్తేజితం చేస్తుంది యోగా. యోగాతో మనసు, శరీరం, ఆలోచన అన్నింటిని ఒక తాటి మీదకు తేవడానికి ఉపయోగపడుతుంది. ఫలితంగా ఏకాగ్రత పెరుగుతుంది. ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది. మనిషిలోని సృజనాత్మకత వృద్ధి చెందుతుంది. అంతేకాదు. ఆలోచనను, ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే శరీరంలో జరిగే రసాయన ప్రక్రియలన్నీ కూడా సమతులమవుతాయి. ప్రతి రోజు యోగా సాధన చేసే వ్యక్తి వ్యక్తిత్వంలో గణనీయమైన మార్పు సాధ్యపడుతుంది. ఆలోచన , ఆహార విహార విధానాలను యోగా సాధన ప్రభావితం చేస్తుంది. ఫలితంగా డబ్ల్యూహెచ్ఓ ఆశించిన సంపూర్ణ ఆరోగ్య సాధన సాధ్యపడుతుంది. ప్రపంచం యోగా ప్రాముఖ్యాన్ని గుర్తించింది. ఇప్పుడు యువత యోగ సాధనవైపు మొగ్గు చూపుతోంది. యోగా ద్వారా మనం మంచి పౌరులను తయారు చేయ్యగలం. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న హింసకు అడ్డుకట్ట వేయగలం ప్రపంచ వ్యాప్తంగా దేశ,మత, రాజకీయ భావాలలో క్లిష్ట పరిస్థితులకు ఓర్చి జ్ఞానాన్ని ప్రజలకు అందిస్తున్న యోగా శిక్షకుల సేవలు మరవలేనివి. ప్రప ంచ మానవాళి యోగా ద్వారా కేవలం శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు తన లోపలికి తాను తొంగి చూసుకునే అవకాశం దొరికే అవకాశం రాబోతున్నది. తమ లోపలికి తాము చూసుకోవడం కోసం పైకెత్తి చూడాల్సిన అవసరం లేదు. సంపూర్ణ ఆరోగ్యం లోపలి నుంచి రావల్సిన అంశం. అంతర్జాతీయ యోగా దినోత్సవం అంటే మొత్తం ప్రపంచమంతా కూడా సర్వమానవాళి ఆరోగ్యం లోపలి నుంచి రావల్సి ఉందని అంగీకరించడానికి సూచన. ఇది మానవాళి వేస్తున్న ఒక గొప్ప ముందడుగు. యోగా చెయ్యడం అంటే కేవలం కొద్ది సమయం పాటు కొన్ని యోగాసనాలు సాధన చెయ్యడం, కాని యోగా జీవనం గడపడం అంటే ప్రతి నిమిషం యోగ సాధనలో ఉండడం. అలా యోగ జీవనం గడిపితే బాధల నుంచి విముక్తి, రోగాల నుంచి విముక్తి, వ్యసనాల నుంచి విముక్తి. అన్ని దు:ఖాల నుంచి విముక్తి లభిస్తుంది. ఖమ్మం జిల్లాలో రామచంద్రమిషన్, హార్ట్‌ఫుల్‌నేస్,హాపినెస్ ప్రోగ్రామ్,ఆర్ట్ ఆఫ్ లివింగ్, పంచకోశ యోగా కేంద్రం, సిద్దార్థ యోగా విద్యాలయం, పతాంజలి యోగాపీఠాం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ ,అరవింద యోగా సెంటర్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాలను జరుపనున్నారు.

ఖమ్మం పటేల్ స్టేడియం లో పెద్ద ఎత్తున యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

## భారతీయ యోగా విజ్ఞాన సంపదను అభివృద్ధి చేయాలి

**-డాక్టర్ వై. రామచంద్రయ్య**



సిద్దార్థ యోగా విద్యాలయం ప్రకృతి వైద్య నిపుణులు భారతీయ యోగా విజ్ఞాన సంపదను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంత్తైనా ఉంది.ఆధునీక వైద్యశాస్త్రమైన యోగాకు ప్రకృతి జీవనవిధానాన్ని జోడించాలి .తద్వారా జీవితాలు మరింత ఆనందమయంగా ఉంటాయి.ముందు తరాల వారికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలంటే ప్రతి ఒక్కరూ యోగా చేయాలి.యోగా సాధన వలన శక్తి వంతమైన ఆహారం కూడా జీర్ణమై జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. వైద్యశాస్త్రంలో ఆసాధ్యాలను సుసాధ్యం చేసేందుకు యోగా తోనే సాధ్యమన్నారు. భారత యోగా ఆధ్యాత్మిక గురువులైన పతాంజలి, బుద్దుడు ఆనాడే ఆరోగ్య సమాజం నిర్మాణం కోసం కృషి చేశారు

## యోగా అనేది భారతీయ సంస్కృతిని ప్రపంచానికి అందించిన బహుమతి.

**-బ్రహ్మకుమారీ అరుణ**



శారీరక ,మానసిక ,సామాజిక రుగ్మతలన్నింటినికి చక్కని ఔషధం రాజయోగం.సంపూర్ణ ఆరోగ్యవంతులు ఎవరంటే శరీరక ఆరోగ్యమే కాక మానసికంగా శాంతి, స్నేహం, కరుణ, సంతోషం, సేవభావం, క్షమాగుణం, ఆనుకూలభావం కలిగిన వారు.మానసొక ఒత్తిడికి లోను కాకుండా ఉండాలి.ఆవేశాన్ని అదుపులో ఉంచుకోవాలి అతిబద్ధకం వదిలేసి శారీరక శ్రమ చేయాలి.తమ పనులు తామే చేసుకునే అలవాటు చేసుకోవాలి.స్వార్థం మొండితనం,విచారం లాంటి వ్యతిరేక భావాలు వదిలివేయాలి.

## యోగతో ఆరోగ్య సమాజం

**గురుదక్షిణా ఫౌండేషన్ యోగా మాస్టర్ రమేష్‌నాయుడు**



యోగను నిత్యం సాధన చేయాలి శరీరాన్ని మనస్సు ఉ కలిపి ఉంచేదే యోగా.అటువంటి యోగా స్థితిలో ఏ సంకల్పం చేసిన తప్పక నెరవేరుతుంది. యోగా స్థితి అనుభవించుటకు ఎటు వంటి శారీరక మానసిక రుగ్మతలు ఉండవు. ప్రపంచ మంత వసుధైక కుటుంబాల అనిపిస్తుంది.నేను నాది అన్న భావనా వదిలేసి సమాజం కోసం సేవ చేయాలాన్నా తపన మొదలవుతుంది.విశ్వవ్యాప్త భావనాకు శ్రీకారం చూడుతుంది.ఆధునీక జీవితంలో లేచిన మొదలు పడుకునే వరకు సమస్యలతో సతమతమయ్యే మానవుడికి పరిష్కరమే యోగ .నిత్యం దీనని సాధన చేయడం వలన అనుకున్న లక్ష్యం సాధించడమే కాకుండా మన అందరం యోగ భారత్ ను నిర్మించవచ్చు.

# ఆదాయం అదృశ్యం



**ధాన్యం కొనుగోళ్లలో భారీ అవినీతి**
**ఆంధ్రాకు తరలిపోయిన తెలంగాణా వడ్లు**
**మార్క్‌టింగ్ రిజిస్టర్లే అందుకు సాక్ష్యం**
**సొసైటీ అలసత్వంతో లక్షల ఆదాయం పోయింది**
**పనికిమాలిన కొర్రీలతో నలిగిపోయిన సగటు రైతు**
**కమీషన్లకోసమే ఇదంతా అంటూ ఆరోపణలు**
**ముఖ్యమంత్రి రేవంత్ ఆశయాలకు నిప్పు పెట్టారు**
**చేష్టలుడిగి చూస్తున్న ప్రజాపంపిణి వ్యవస్థ**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**
ఆంధ్రాకు సరిహద్దయిన అశ్వారావుపేట ప్రాంతం., ధాన్యం కొనుగోళ్ళ అక్రమాలకు దళారీల దందాకు కామధేనువైంది. రైతులనుంచి సరుకుని కొనుగోలు చేసి, సొసైటీకి ఎంతోకొంత ఆదాయాన్ని సమకూర్చాల్సిన సహకార సంస్థ ఈ విషయంలో ఘోరంగా విఫలమైంది. వ్యాపారులతో చేతులు కలపి కొందరు తమ వ్యక్తిగత ప్రయోజనాలు చూసుకోవడం మూలానే అటు రైతుకి, ఇటు సహకార సంస్థకు ఏకకాలంలో తీవ్ర నష్టం వాటిల్లినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గడచిన రబి సీజన్‌కి సంబంధించి కనిష్ఠంగా మన రైతులు పండించిన 11వందల టన్నులకు పైగా ధాన్యాన్ని పొరుగునున్న ఆంధ్రా రైస్ మిల్లుల యదాన కొట్టినట్లు "మార్కెటింగ్ వారి రిజిస్టర్లే" వెల్లడిస్తున్నాయి. ఎవరూ తమవైపు చూడట్లేదు కదా అనే ధైర్యంతో ఈ మాఫియా రెచ్చిపోయింది. తెలంగాణా భూభాగం నుంచి వేలాది టన్నుల మన ధాన్యాన్ని పట్టపగలే తరలించేసింది. పెద్దఎత్తున కమీషన్లు మూటగట్టుకున్నట్లు నిందలు మోస్తున్నది. అత్యంత ఆసక్తికర నేపద్యం ఇలా ఉన్నది.

## సిఎం రేవంత్ ఆదేశాలకు నిప్పు పెట్టారు

అశ్వారావుపేట మండలంలో మొన్నటి రబి సీజన్‌లో గరిష్ఠంగా 1500 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. అనుభవమున్న రైతుల సమాచారం ప్రకారం 50 లారీల సరుకు సిద్ధమైనట్లే. దీన్ని సొసైటీ మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉన్నది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలను ప్రస్తావించాలి. ఆయన ఏమన్నారంటే "రంగుమారినా లేదా సరుకులో ఏమాత్రం తేడా అనిపించినా రైతుని ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరాలి". ఇది ఆయన ఆకాంక్ష. కానీ ఇక్కడ అందుకు పూర్తి విరుద్ధంగా జరిగింది. పేరుకి కేంద్రాలు తెరిచి, అందులో ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నానా వంకలు పెట్టి రైతుల్ని ఏడిపించారు. ఇదే సమయంలో అశ్వారావుపేట పట్టణంలోని కొదరు శ్రీమంతులు ఎంటరయి, ఆంధ్రామిల్లర్లతో టైఅప్ పెట్టుకుని, కేంద్రాల వెంటపడి, ప్రైవేట్‌గా కొనుక్కుపోయారు. ఈ యార్డుల్లో సొసైటీవాళ్లు అనేక కొర్రీలు పెడుతుంటే, ఇక్కడ సరుకుని రోజుల తరబడి నిల్వపెట్టుకుంటే, ఖర్మకాలి వర్షంపడితే మొత్తానికి నష్టమనే ఆలోచనతో, చాలామంది రైతులు విధిలేక ప్రైవేటు వ్యాపారుల చేతికి చిక్కినట్లు స్పష్టమవుతున్నది. ఓ వంద రూపాయలు తగ్గినా దళారీకే అమ్మేసుకుంటే ముందు బయటపడిపోతామని అందరూ భావించడాన్ని ఇక్కడ గమనించాలి. రైతుల్ని ఈ వైపుగా మానసికంగా మళ్ళించడానికి మన యంత్రాంగమే కావాలని ఇలా నానా కొర్రీలు పెట్టినట్లు ఆరోపణలున్నాయి. ఇందుకు ఆధారాలు చాలానే ఉన్నాయి. అంతెందుకు.,సొసైటీ ఐదు లారీలు మాత్రమే కొంటే, తత్తిమా 45లారీలు ఆంధ్రాకి వెళ్ళిపోయింది నిజం కాదా. అదేదో మన సొసైటీనే కొంటే ప్రతీ క్వింటాల్‌కి రూ.32 ఆదాయం వచ్చేది కదా. మరెందుకు కొనలేదు. సరుకులో నాణ్యతలేదంటూ వీళ్ళు రైతుల్ని అవస్థలపాలు చేశారు కదా.,ముఖ్యమంత్రి రేవంత్ ఓ వైపు ఇవన్నీ పట్టించుకోకుండా కొనమని ఆదేశించినప్పుడు, మీకొచ్చిన నొప్పి ఏమిటి ? ఇన్నివేల టన్నుల ధాన్యాన్ని చూస్తూ చూస్తూ ఆంధ్రాకి ఎందుకు ధారవోశారు ? అదేమని అడిగితే తమకు ఈ విషయంలో లిఖితపూర్వక ఆదేశాలు రాలేదని చెబుతున్నారు. అంటే ముఖ్యమంత్రి అయినా ఈ విషయంలో రైతుల్ని మభ్యపెట్టి ఉండాలి.,లేదా యంత్రాంగమే తమను ఎవరూ గమనించట్లేదు కదా అని నాటకాలాడయినా ఉండాలి. ఈ రెంటిలో ఏది నిజమో తేలకపోతే ప్రభుత్వానికి అప్రదిష్ట తప్పదు. అంతే కాదు బిఆర్ఎస్ సర్కార్ మారినా నేటికీ వారి కోవర్టులే పనిచేస్తున్నారంటూ అక్కడా ఇక్కడా సాగుతున్న ప్రచారానికి ఊతం పెరుగుతుంది.

## మన కష్టం ఆంధ్రాకు తరలిపోయింది

అశ్వారావుపేట ప్రాంత రైతులు పండించిన ధాన్యం పెద్దఎత్తున ఆంధ్రాకు తరలిపోయినట్లు మార్కెటింగ్ శాఖ రిజిస్టర్లే చెబుతున్నాయి. పెద్దాపురం, మండపేట, కొమ్మరిపాలెం, దుప్పలపూడి, మహేంద్రవాడ, తొస్సిపూడి, బిక్కవోలు, తదితర పట్టణాల్లోని రైస్‌మిల్లుల వాళ్ళు తరలించుకుపోయారు. వీళ్ళంతా అశ్వారావుపేట మార్కెటింగ్ చెక్‌పోస్టులో నూటికి ఒక శాతం చొప్పున "సెస్" అధికారికంగా చెల్లించారు. పట్టణానికి చెందిన నలుగురు బడా వ్యాపారులు ఈ ఆంధ్రా కి దళారీలుగా వ్యవహరించినట్లు సాక్ష్యాలున్నాయి. సొసైటీకి కొనిపెడితే ఈ సొసైటీ లాభపడుతుంది. వ్యాపారి కొనేలా వాతావరణం సిద్ధంచేసి పెడితే మన జేబులూ నిండుతాయి. ఇదే సూత్రంతో ఇక్కడి ధాన్యం కొనుగోలు ప్రక్రియ భ్రష్ఠుపట్టిపోయింది. అడిగే దిక్కు లేదు. ఇటు సహకార సంస్థ ఉన్నతాధికారులు గానీ, అటు సివిల్‌సప్లయిస్ గానీ, కనీసం ఒక్కమాటైనా మాట్లాడకపోవడానికి కారణాలేంటో సమాజానికి చెప్పాలి.

## నాణ్యత లేకుంటే మిల్లులు తీసుకోవట్లేదా

దీనిపై అశ్వారావుపేట సొసైటీ సీఈఓ మానేపల్లి విజయ్‌బాబు వద్ద ప్రస్తావించగా అయన చెప్పిన సమాధానం చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. అటు ముఖ్యమంత్రేమో రంగు మారినా కొనమంటున్నారు. అలా అని కొనుగోలు చేస్తేనేమో ఎలాటెడ్ మిల్లుల వాళ్ళు సరుకు తిరస్కరిస్తున్నాయి. అలా రిజెక్ట్ అయితే నా ఉద్యోగానికి ఇబ్బంది అంటూ బాబు వాపోయారు. క్వాలిటీ ఎలా ఉన్నా కొనమని ముఖ్యమంత్రే స్వయంగా చెప్పాక కూడా ఈ రాష్ట్రంలో ఇదేం దుస్థితి. అసలేం జరుగుతున్నదో ప్రభుత్వ పెద్దలు గమనించుకోవాలి. ఈ ప్రక్రియలో మరెన్నో అవినీతి లీలలు రేపటినుంచీ సీరియల్‌గా ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా సివిల్‌సప్లయిస్ వారికి ఒక ప్రశ్న. మన సరుకు బాగోలేదనే కదా రకరకాల కొర్రీలు పెట్టి ధాన్యమంతా ఆంధ్రాకి పోయేలా ప్రణాళికవేసి విజయం సాధించారు. మరి ఇక్కడ మీకు పనికిరానిది ఆంధ్రా మిల్లర్లకు ఎలా పనికొచ్చిందో కాస్త శెలవిస్తారా.

# ఇళ్ల స్థలాలు సమస్యకు పరిష్కారం



**కలెక్టర్‌ను కలిసిన టియూడబ్ల్యూజే(ఐజేయు) నేతలు**

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
ఖమ్మం జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం 147 జివో ప్రకారం జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి కేటాయించిన భూమిని పదిరోజుల్లో సొసైటీకి అప్పగిస్తామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రక్రియ వేగవంగా జరుగుతుందని ఆయన తెలిపారు. గురువారం జర్నలిస్ట్ మ్యూచివల్ ఎయిడెడ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, టియూడబ్ల్యూజే ఐజెయు నేతృత్వంలో ప్రతినిధులు కలెక్టర్‌ను కలిశారు. ప్రభుత్వ జివో తదనంతరం పరిణామాలను ప్రతినిధులు కలెక్టర్‌కు వివరించారు. అన్ని విషయాలను సానుకూలంగా విన్న కలెక్టర్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకీ ప్రభుత్వ జీవో ప్రకారం 23.2ఎకరాల భూమిని త్వరలోనే అప్పగించనున్నామని అన్నారు. సొసైటీ కోరిక మేరకు ప్రత్యామ్నాయ భూమిని ఇచ్చేందుకు రెవిన్యూ పరంగా సిద్ధం చేశామని ఆయన తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టియూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, కె.విరాహత్ అలీ, ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్రనాయకులు నర్వనేని వెంకట్రావ్, జిల్లా నాయకులు మాటేటి వేణుగోపాల్, కృష్ణమురారి, నలజాల వెంకట్రావ్, ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, హిందూ శ్రీధర్, మైసా పాపారావు, శ్రీనివాసరావు, శివానంద, మోహిద్దీన్, నామా పురుషోత్తం, తాళ్లూరి మురళీ, జనార్దనాచారి, కెవి,ఏలూరి వేణు, మేడి రమేష్, కళ్యాణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి జ్ఞానం నేర్పేవి పత్రికలే

**జర్నలిస్టులకు కనీస వేతనాలు ఇవ్వాలి**
**టీయూడబ్లూజే ఐజేయు రాష్ట్ర మహాసభల్లో కూనంనేని**



**ఖమ్మం కార్పొరేషన్, జూన్20, ప్రభాతవార్త:**
పత్రికలు ప్రపంచానికే జ్ఞానం ఇస్తాయని, అలాంటి బృహత్తరమైన వ్యవస్థలో పనిచేసే జర్నలిస్టులకు కనీస వేతనం ఇచ్చేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఖమ్మంలో నగునూరి శేఖర్ అధ్యక్షతన జరుగుతున్న టియుడబ్ల్యూజే రాష్ట్ర మూడవ మహాసభల్లో రెండో రోజు గురువారం ఆయన పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టు వృత్తిలో ఉన్న వ్యక్తులు కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. గ్రామీణ జర్నలిస్టు నుంచి పట్టణాల్లో పనిచేస్తున్న వారి వరకు ఇల్లు, వైద్యం అందించాలని,ఆ విధంగా ప్రభుత్వాలు ఆలోచించాలని ఆయన సూచించారు. ఉండి లేని జీతాలతో ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధిగా పనిచేస్తూ తమ జీవితాలు గడుపుతున్నారని అన్నారు. పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలోఉందని, ఎన్డిటీవి లాంటివే మూసేసే పరిస్థితులు వచ్చాయని, నిజాలను నిజాయితీగా రాసే జర్నలిస్టులపై దాడులు కూడా జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఇబ్బందులను తట్టుకొని సురవరం ప్రతాపరెడ్డి వంటి జర్నలిస్టు యోధులను ఆదర్శంగా తీసుకొని ఆ వారసత్వాన్ని ప్రస్తుత జర్నలిస్టులు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్ట్ అధ్యాయనం పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా తాను విశాలాంధ్ర దినపత్రికలో స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేసిన రోజులను,తన గురువు రాఘవాచారి, శ్రీనివాస్‌రెడ్డిలను ఆయన గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల కోసం సాగే పోరాటంలో తమ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సభలో మీడియా ఆకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి విరాహత్ అలీ, జాతీయ నాయకులు అమర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణిలో మహిళా కార్మికులకు రక్షణ కరువు

- మహిళా కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలి
- మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షురాలు కొడిపల్లి శ్రీలత

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 :*

సింగరేణి సంస్థలో పనిచేసే మహిళా కార్మికులపై లైంగిక, మానసిక దాడులు పెరుగుతున్నాయని, మహిళా కార్మికులకు రక్షణ కరువైందని మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షురాలు కొడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ఆర్జీ వర్క్‌షాప్, ఏరియా ఆస్పత్రి, కేకే-5, శాంతిఖని తదితర ఏరియాల్లో మహిళలపై వరుస ఘటనలు జరుగుతున్నాయని, ఈ ఘటనలు మహిళల భద్రతను ప్రశ్నిస్తున్నాయని, సింగరేణి సంస్థ



సీఅండ్ఎండీ మహిళా కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా కార్మికులను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నవారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. శాంతిఖనిలో జరిగిన సంఘటన భవిష్యత్తులో మళ్లీ పునరావృత్తం కాకుండా సింగరేణి సంస్థ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. మహిళా కార్మికులకు హెచ్ఎంఎస్ యూనియన్ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని ఆమె తెలిపారు.

## పినపాక ఎమ్మెల్యేను పరామర్శించిన సింగరేణి అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి ఇటీవల మృతిచెందటంతో మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్, ఏరియా అధికారులు గురువారం ఎమ్మెల్యే పాయంను కలిసి పరామర్శించారు. అనంతరం పాయం రాములమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు ఎస్.రమేష్, మదార్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 :*



2024-25 విద్యాసంవత్సరానికి గాను మణుగూరు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల(బాలుర) డిగ్రీ కళాశాల నందు ప్రథమ సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్లు పొందేందుకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అనూష తెలిపారు. ఆమె గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 17 నుంచి 23వ తేదీ వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల నుంచి ధృవీకరణ పత్రాలను నేరుగా కళాశాలలో తీసుకోవడం జరుగుతుందన్నారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు తరువరి మెరిట్ జాబితా ఈ నెల 25న ప్రకటించి కౌన్సింగ్ నిర్వహిస్తామని, ఇతర వివరాల కొరకు 7901097698, 7989243996 ఫోనెంబర్లలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## లయన్స్‌క్లబ్ వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 :*



లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వ హించారు. లయన్స్‌క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ గాజుల పూర్ణచందర్ రావు, బుచ్చమ్మల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని చిరువ్యాపారులకు గొడుగులను వితరణగా అందజేశారు. అనంతరం అశ్వాపురం మండలంలోని సాయిబాబా ఆలయంలో అన్నదానం కోసం బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చార్టర్డ్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, సెక్రెటరీ మీరాహుస్సేన్, ఎలక్ట్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్యప్రకాష్, గాజుల రమేష్‌కుమార్, కముజు చంద్రమోహన్, డాక్టర్ సమ్మయ్య, చింతపల్లి శ్రీరాములు, బేతంచర్ల వెంకటేశ్వర్లు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, అడబాల నాగేశ్వరరావు, వన్నం కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన అడ్‌హక్ కమిటీ ఏర్పాటు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 :*



మణుగూరు మండల ఎమ్మార్పీఎస్ నూతన అడ్‌హక్ కమిటీని గురువారం ఏర్పాటుచేసుకున్నారు. నూతన అధ్యక్షులుగా మోదుగు వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలుగా బొల్లేపల్లి పద్మలను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అండ్ ఎంఎస్‌పీ ఇన్‌చార్జిగా బోయిల్ల నర్సింహారావు, మాట్ల బాబూరావు, కొమ్ము హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మీగ్రామానికి కొత్తవారు వస్తే సమాచారం ఇవ్వాలి

- మణుగూరు సీఐ సతీష్‌కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 :*



మీగ్రామానికి ఎవరైనా కొత్తవారు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి వారి వివరాలను తెలియజేయాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలోని వలస ఆదివాసీ గ్రామం పెద్దిపల్లిని సందర్శించి అక్కడి గ్రామస్తులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని, తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. పిల్లలను ప్రతిరోజు బడికి పంపించాలని సూచించారు. తొలుత గ్రామంలోని పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. పోలీస్‌సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

*పినపాక, జూన్ 20, ప్రభాతవార్త*



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పినపాక ప్రభుత్వ వైద్యురాలు దుర్గాభవాని ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను ఎంపిపి గుమ్మడి గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు దుర్గాభవాని మాట్లాడుతూ ఒకటో సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు మధ్య పిల్లలందరికీ అల్బాండజోల్ మాత్రలు నులి పురుగుల నివారణ కోసం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చింతపంటి సత్యం, ఎంపిడిఓ రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 :*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలతో పాటు అంగన్‌వాడీ, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, డాక్టర్ శివకుమార్, ఎస్‌యూవో లింగ్యానాయక్, వైద్యసిబ్బంది రాంప్రసాద్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పగించాలి

- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ రామనర్సయ్య

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20 :*



సార్వత్రిక ఎన్నికల ముందు సింగరేణిని ప్రైవేటీకరించబోమని ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇప్పుడు బొగ్గు బ్లాకులను బేషరతుగా సింగరేణి సంస్థకు అప్పగించాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ మల్లెల రామనర్సయ్య అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. దేశంలో బొగ్గు బ్లాకుల వేలంపాటను ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందన్నారు. బొగ్గు గనుల వేలంపాటలో శ్రావణ్‌పల్లి బొగ్గు బ్లాకును చేర్చడం సరైంది కాదన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సింగరేణి విస్తరించి ఉన్న ప్రాంతాల్లోని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఇంతకుముందు ప్రైవేటు వారికి కేటాయించిన సత్తుపల్లి, కోయగూడెం బ్లాకులకు కూడా సింగరేణికి కేటాయించాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. బొగ్గు బ్లాకులను ప్రైవేటువారికి అప్పగిస్తే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సింగరేణి సంస్థ రక్షణకు, కార్మికుల పరిరక్షణకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, ఇమాముద్దీన్, చంద్రశేఖర్, రవి, భీమ్‌సేన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి

- భోజన విరామ సమయంలో స్వచ్ఛంద నిరసన

*కరకగూడెం,ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని కరకగూడెం మండలం చిరుమళ్ల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు గురువారం భోజన విరామ సమయంలో స్వచ్ఛంద నిరసన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పాఠశాలల్లో తొంబై శాతం మంది ఉపాధ్యాయులు బదిలీలు లేక ఒకే స్కూల్‌లో 13 సంవత్సరాలకు పైగా పనిచేస్తూ ఆరోగ్య,ఇతర అనేక సమస్యలను భరిస్తూ బదిలీకోసం ఎదురుచూస్తున్నారు.చాలా మంది ఎస్‌జీటీగా నియామకమై పదోన్నతులు లేక ఎస్‌జీటీలుగా రిటైడ్ అవుతున్నారు.సమాంతర విద్యావ్యవస్థ ఐన జెడ్పి,ఎంపీపీ స్కూల్స్‌లలో బదిలీలు,ప్రమోషన్స్ చకచకా జరుగుతుంటే ట్రైబల్ డిపార్టుమెంట్ స్కూలల్లో మాత్రం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం,ఉపాధ్యాయులు మానసిక ఆందోళనకు గురవుతూ నిరసన తెలియజేశారు.ఇప్పటికైనా షెడ్యూల్ ప్రకటించి బదిలీలు, ప్రమోషన్స్ పూర్తి చేసి గిరిజన విద్యారంగ అభివృద్ధికి కృషిచేయాలని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో డి జగన్ హెచ్‌ఎమ్,ఉపాధ్యాయులు స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనన్న నగర్‌ను ప్రారంభించిన జెడీప చైర్మన్





కొత్తగూడెం, జూన్ 20 - (ప్రభాతవార్త): జిల్లాలోని చుంచుపల్లి మండలం ప్రశాంతినగర్ పంచాయతీలో ఐటీడీఏ ద్వారా నర్సరీ ఏర్పాటు చేసేందుకు గాను సుమారు వంద ఎకరాల గిరిజనుల భూమిని 1983 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సేకరించింది. వారికి ప్రత్యామ్నాయంగా గరిమెళ్లపాడు ఏరియాలో ఇళ్ల స్థలాలను కేటాయించింది. కానీ కాలమేణా వారి కుటుంబాలు పెరగడం వల్ల అప్పుడు కేటాయించిన ఇళ్ల స్థలాలు సరిపోక అదే ఏరియాలోని ప్రభుత్వ స్థలంలో గత ఐదు సంవత్సరాల క్రితం గుడిసెలు వేసుకొని ఉంటున్నారు. కానీ వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడం వల్ల పంచాయతీ వారు ఇంటి నంబర్లు కేటాయించలేకపోవడంతో నిత్యావసరాలైన నీరు, విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి అనేక రకాలుగా విద్యుత్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన ఎవరూ పట్టించుకోలేదు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ మంత్రిగా ఉన్నందున గిరిజనుల సమస్యలపై వెంటనే స్పందించారు. వారు నివాసం ఉంటున్న ఇళ్ల స్థలాలకు వెంటనే పట్టాలు మంజూరు చేసి వారికి ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేయాల్సిందిగా కలెక్టర్‌కు సూచించారు. అంతేకాకుండా వారి నివాస ప్రాంతానికి కావాల్సిన మౌలిక వసతులు కూడా ఏరాపటు చేయాల్సిందిగా ఆదేశించారు. మంత్రి సహకారినిక గిరిజనులందరూ హర్షం వ్యక్తం చేశారు. కృతజ్ఞతగా తమ నివాస కాలనీకి .పొంగులేటి శ్రీనన్న నగర్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా నామకరణం చేసినందుకు జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా శ్రీనన్న నగర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, దేవీ ప్రసన్న, మండె వీరహన్మంతరావు, పరంజ్యోతి, కనకరాజు, ఏఎంసీ చైర్మన్ రాంబాబు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బరిగెల భూపేష్ ఎన్నిక



కొత్తగూడెం టౌన్, జూన్ 20 - (ప్రభాతవార్త): ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బరిగెల భూపేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ భద్ర చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్య సమస్యలపై చర్చించి భవిష్యత్తులో జరగబోయే పర్యావరణ మహా ఉద్యమంలో జిల్లా నుంచి జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో మరింత మంది నాయకులను అందించాలని భూపేష్‌ని కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానంలో నియమించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ నిర్మూలన కోసం ఎమ్మెల్యే కూనంనేని, మంత్రి పొంగులేటి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ యాదవ్, సైదా బాబు, పలకాల ధర్మారావు, సామర్ల సమ్మయ్య, మొకనకల రాజశేఖర్, వీర్రాజు గౌడ్ పాల్గొన్నారు.

## వార్డుల్లో నులిపురుగుల నివారణ మందులు



కొత్తగూడెం టౌన్, జూన్ 20 - (ప్రభాతవార్త): జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని పలు వార్డులో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 19వ వార్డులో కౌన్సిలర్ బండి నరసింహారావు పాల్గొని చిన్నారులకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో సఫాయిబస్తీ యూపీహెచ్‌సీ డాక్టర్ భవ్య సాహితి, హెచ్ఎం కుమార్, శ్రీవల్లి, సూపర్‌వైజర్లు శారద, ఏఎన్ఎం అన్నపూర్ణ, కవిత, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. 25వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కౌన్సిలర్ సాహెరా బేగం నులిపురుగుల మందులు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, రాజకుమారి, శైలజ, ఆశా వర్కర్లు సుశీల, ఓబీ సరోజ పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 20 (ప్రభాతవార్త) జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం హుజూర్‌నగర్ మండలపరిధిలోని లింగగిరి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల వైద్యాధికారి పుష్పలత ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.

## ఇంచార్జి డీఎంహెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్



కొత్తగూడెం, జూన్ 20 - (ప్రభాతవార్త): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ ఎల్.భాస్కర్ నాయక్ ఇంచార్జి బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో వైద్య అధికారులు, పారామెడికల్ సిబ్బంది ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని అన్నారు. స్టాఫ్‌కు కూడా ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చినప్పుడైనా తమకు తెలియజేయాలని అనానసరరు. మంచిగా పనిచేసి జిల్లాలోని ఆరోగ్య కార్యక్రమాలను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మధువరుణ్, డాక్టర్ రాకేష్, డాక్టర్ చైతన్య, డిప్యూటీ డెమో ఎండీ ఫైజ్ మొయినుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన జెడ్పీ చైర్మన్ కంచర్ల



కొత్తగూడెం, జూన్ 20 - (ప్రభాతవార్త): జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జితేష్ వి పాటిల్‌ను జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. శాలువ కప్పి సత్కరించారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి కలెక్టర్‌దే కీలక పాత్ర అని, అందుకు ప్రజాప్రతినిధులుగా మా సహకారం కూడా అందిస్తామని అన్నారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి వాటిని సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

## తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించాలి

మేళ్లచెరువు జూన్ 20 (ప్రభాతవార్త) వేపలమాదారం గ్రామంలో గురువారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులంతా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. ముఖ్యంగా పత్తి, మిర్చి, వరి రైతులు విత్తనముల ఎంపికలో అనేక జాగ్రత్తలు పాటించి నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకున్నప్పుడే అధిక దిగుబడులను సాధించే అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయశాఖ నుంచి లైసెన్స్ పొందిన డీలర్ దుకాణముల నుంచే విత్తనాలు ఖ రీదు చేయాలని, వెంటనే బిల్లులు పొందాలని, అట్టి బిల్లులను పంటలు చేతికొచ్చేంత వరకు దాచి ఉంచాలన్నారు. జీలుగు, పిల్లిపెసర, పలు రకాల పచ్చిరొట్ట ఎరువులను భూమికి ఉపయోగించాలన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## నులిపురుగుల మాత్రలు వేసిన ఇంచార్జి డీఎంహెచ్‌వో

కొత్తగూడెం, జూన్ 20 - (ప్రభాతవార్త):



జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఇంచార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ ఎల్.భాస్కర్ నాయక్ రేగళ్ల పీహెచ్‌సీ పరిధిలోని ఏహెచ్ఎస్ పెద్దతండా పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోనా, డాక్టర్ స్వప్న, హెచ్ఈఓ రాంప్రసాద్, హెచ్ఈ భద్రు, హెచ్ఎస్ రామచంద్రు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలు వ్యక్తిగత శుభ్రత పాటించాలి



కొత్తగూడెం టౌన్, జూన్ 20 - (ప్రభాతవార్త): విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రామవరం పాత పోలీస్ స్టేషన్ నేతాజీ స్కూల్‌లో విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్ మునిగడప పద్మ, 14నంబర్ ఏరియా వైద్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు ఘన నివాళి

కొత్తగూడెం, జూన్ 20 - (ప్రభాతవార్త):



ఈనాడు సంస్థల గ్రూప్ అధినేత రామోజీరావు దశదిన కర్మ సందర్భంగా మార్గదర్శి చిట్స్‌లో ఏర్పాటు చేసిన సంతాపసభలో కాంగ్రెస్ నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. దేశం గర్వించదగ్గ తెలుగు వ్యక్తిత రామోజీరావు అని కొనియాడారు. ఈనాడు సంస్థల ద్వారా లక్షలాది మందికి జీవనోపాధి కల్పించారని, ఈనాడుపత్రిక ద్వారా తెలుగు ప్రజలను చైతన్యవంతం చేశారని అన్నారు. ఆనాడు పత్రికలో విలువలతో కూడిన పత్రిక తీరినచదిదానదరని అన్నారు. ఆయన సమాజానికి చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శి సిబ్బంది, పుర ప్రముఖులు, రామోజీరావు అభిమానులు పాల్గొన్నారు.

# నులిపురుగులను నలిపేద్దాం...

**- విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి**
**- ఆల్బెండజోల్ మాత్రలు వేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*పాల్వంచ, జూన్ 20 - ప్రభాతవార్త:*

నులిపురుగులను నలిపేద్దామని... ప్రతీ ఒక్కరూ నులిపురుగుల నివారణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. పాల్వంచలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీలో గురువారం జరిగిన నూలిపురుగుల నివారణ కార్యర్రకమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. పిల్లందరూ ఆరోగ్యం, విద్య మీద శ్రద్ద వహించాలని, ప్రతీ ఒక్కరూ శుభ్రత



పాటించాలని అన్నారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి ఈ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతీ ఒక్కరూ చదువుకొని దేశం కోసం పాటుపడాలని అన్నారు. మొత్తం 200 మందికి ఈ మాత్రలు వేశారు. ఈ



కార్యక్రమంలో అధికారులు వేల్పుల విజేత, జే.దుర్గా, పి.దుర్గా, క్రాంతి, బి.నాగేశ్వరరావు, ఇంచార్జి డీఎంహెచ్‌వో భాస్కర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుకృత, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మధువరన్, డాక్టర్ బాలాజీ, సీహెచ్‌వో నాగభూషనం, డిప్యూటీ డెమో ఎండీ ఫయాజ్ మొయినుద్దీన్‌లు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణలో ప్రత్యేక శ్రద్ద వహించాలి



*రుద్రంపూర్, జూన్ 20 - ప్రభాతవార్త:*

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వైద్య, విద్య, ఆరోగ్యం రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే పిల్లలకు సంవత్సరానికి రెండు సార్లు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మందులు వేసే విధంగా వైద్య ఆరోగ్యశాఖ సంబంధిత పాఠశాలల్లోని ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. పిల్లల్లో ఎక్కువగా నులిపురుగులు పెరిగే అవకాశం ఉంటుందని, కడుపులో నులి పురుగులు పెరగడం వల్ల పిల్లల్లో జీర్ణవక్తి తగ్గుతుందని, రక్తహీనత, మలబద్దకం లాంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, పెనగడప పీహెచ్‌సీ వైద్యులు వాణి, నేహా అమ్రిన్, ఎంపీవో సత్యనారాయణ, ఎంపీటీసీ పరమేషన, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావులు పాల్గొన్నారు.

## సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

*కొత్తగూడెం అర్బన్, జూన్ 20 - ప్రభాతవార్త:*



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం పోరాడి సాధించుకున్న సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు పాలకులు పటిష్టమైన సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ నెల 23వ తేదీన సారపాకలో జరగనున్న ఏఐటీయూసీ జిల్లా రెండో మహాసభల ప్రచారంలో భాగంగా పోస్టాఫీస్ సెంటర్‌లో కార్మికుల అడ్డాలో మహాసభ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, గెద్దాడి నగేషన, పిడుగు శ్రీనివాస్, తాటాకుల చంద్రమౌళి, అనుమాల రాజు, అనిపెట్టి బిక్షపతి, గుంటి మల్లేష్, కోటేశ్వరరావు, తన్నీరు హరిబాబు, మల్లేష్, రమణయ్యలు పాల్గొన్నారు.

## జిల్లాలో అందించిన సేవలు సంతృప్తినిచ్చాయి: ప్రియాంక ఆల



*కొత్తగూడెం కలెక్టరేట్, జూన్20 - ప్రభాతవార్త:*

జిల్లాలో కలెక్టర్‌గా అందించిన సేవలు సంతృప్తినిచ్చాయని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. జిల్లా నుంచి హైదరాబాద్‌కు ఆమె బదలీపై వెళ్తున్న క్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు కలెక్టరేట్‌లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన కలెక్టర్ జితేశ్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక ఆల మాట్లాడుతు 11నెలల పాటు జిల్లాలో అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ప్రజలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు చక్కని సహకారాన్ని అందించారన్నారు. వరదలు, ఎన్నికల సమయంలో అధికార యంత్రాంగం అందించిన సమిష్టి సేవలను అభినందించారు. అనంతరం ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో విద్యాచందన, డీఎఫ్ఓ కృష్ణగౌడ్, డీఆర్డీవో పీడీ ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలి

*చంద్రుగొండ, జూన్ 20 - ప్రభాతవార్త:*



విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ ఎస్ఈ భీకంసింగ్ మండల విద్యుత్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. కార్యాలయంలో విదునయత్‌శాఖ అధికారులతో ఎస్ఈ భీకంసింగ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రుగొండ నుంచి తిప్పనపల్లి మీదుగా పెనగడప గ్రామానికి ఫీడర్ లైన్ రూ.70 లక్షలతో త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అధిక లోడ్‌ను తట్టుకునేందుకు సబ్ స్టేషన్‌లో పాత బ్రేకర్ల స్థానంలో రూ.20 లక్షలతో రెండు కొత్త బ్రేకర్లు మంజూరయ్యాయన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*చంద్రుగొండ, జూన్ 20 - ప్రభాతవార్త:*

ఇష్టపడి చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం మండలంలోని చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో నేరుగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతీ రోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత విద్యను అందిస్తారన్నారు. అర్ధంకాని సబ్జెక్టులను ఉపాధ్యాయులను మళ్లీ, మళ్లీ అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మద్దుకూరు గ్రామానికి చెందిన ఉపాధిహామీ పథకం కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గత ఏడాది నర్సరీ మొక్కలను తెచ్చి హరితహారం కార్యక్రమంలో నాటడం జరిగిందని, నేటికీ వాటి డబ్బులు పూర్తిగా రాలేదని, చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయని, విచారణ చేపట్టాలని కూలీలు కోరారు. దీనికి స్పందించిన కలెక్టరన విచారించి తగిన చర్యలు తీసుకుంటామిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, పీఆర్ ఈఈ సత్యనారాయణ, ఎంఈవో సత్యనారాయణ, సీడీపీవో నిర్మలాజ్యోతి, ఏఈ శ్రీనివాస్, హెచ్‌ఎం భవాని, గ్రామస్తులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## జిల్లా కాంగ్రెస్ నాయకుడు



## దయాకర్‌రెడ్డిని కలిసిన కొత్వాల

*పాల్వంచ టౌన్, జూన్ 20 - ప్రభాతవార్త:*

జిల్లా కాంగ్రెస్ నాయకుడు, ఖమ్మం పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తంబూరి దయాకర్‌రెడ్డిని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల అమెరికా వెళ్లి వచ్చిన సందర్భంగా గురువారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, కందుకూరి రాము, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్‌లు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

*పాల్వంచ రూరల్, జూన్ 20 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారిని గురువారం సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఆలయ ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో అర్చన చేశారు. అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం ఆలయ ఆవరణలో ఛండీహోమం నిర్వహించడం జరుగుతుందని ఈవో తెలిపారు.

## నులిపురుగుల మందులు వేసిన ఎంపీటీసీ

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 20 - ప్రభాతవార్త:*



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ శ్రీనగర్ పంచాయతీలో ని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని చిన్నారులకు కూడా ఆమె మాత్రలు వేశారు. తల్లిదండ్రులు శ్రద్ధ వహించి పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, హెచ్‌ఎం జ్యోతిరాణి, డాక్టర్ నూరి, ఏఎన్ఎం సత్యవతి, ఆశా వర్కర్లు ఝాన్సీ, అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, అంజలి, ఆయమ్మలు పద్మ, మణి, మల్లమ్మ, కొల్లు కొండలరావు, యోగా గురువులు పాల్గొన్నారు.

# సమన్వయ సమావేశంలో సమస్యను పరిష్కరించుకుందాం,....

### కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

కారేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త :

పోడు సాగుదారులకు సంబంధించి ఫారెస్ట్ మండల అదికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తామని సమస్యను పరిష్కరించుకుందామని వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ పేర్కొన్నారు. సింగరేణి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం కళ్యాణ లక్ష్మీ చెక్కులను వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పంపిణీ చేశారు. సింగరేణి మండల తహశీల్దార్ సోనబోయిన సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సింగరేణి మండల వ్యాప్తంగా ఉన్న 33మంది లబ్ధిదారులకు రూ. 33,03,828ల చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 2276మందికి రూ. 21కోట్ల 25లక్షల 36వేల 928లు అందజేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులందరికీ తులం బంగారం సైతం ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఇకపోతే సింగరేణి మండల వ్యాప్తంగా ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న అటవీ సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానన్నారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కేంద్రంలో ప్రత్యేక చట్టం ద్వారా అందజేసిన హక్కు పత్రాలను అనుగుణంగా ప్రస్తుతం ఏజెన్సీలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా పోడు సమస్యను పరిష్కరిస్తామన్నారు. గొడవలకు తావు లేకుండా ప్రజల సమన్వయనం పాటించాలని సమస్యలు పరిష్కరించే బాధ్యత నాదేనని పునరుద్ఘాటించారు. పోలీసు, ఫారెస్ట్ అధికారులు పోడు సాగుదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సామరస్యంగా సమస్యను పరిష్కరించుకుందామని సూచించారు. ప్రతి చిన్న విషయానికి గొడవలు పడకుండా ఉండాలని, ఆ భూముల్లోకి వెళితే అనవసరంగా కేసుల పాలవుతారని, ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు సంబంధించి తక్షణమే నివేదిక తయారు చేసి అందివ్వాలని తహశీల్దార్‌కి ఆదేశాలు జారీ చేస్తూ, త్వరలోనే వారికి ఇండ్లతో పాటుగా స్థలాలను అందజేస్తామని తెలిపారు. పనిచేసే ఎమ్మెల్యేనే తప్పా.... మాటల ఎమ్మెల్యేను కానని, త్వరలోనే పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరి నందరాజు, ఎంపీడీవో జి సురేందర్, ఆర్ఐలు సామినేని నర్సింహారావు, జార్జ్, కో ఆప్షన్ సభ్యులు ఎండి అనీఫ్, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, కొత్తూరు రామారావు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.








## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### ఎమ్మెల్యేని సన్మానించిన ఎంపీపీ దంపతులు



కారేపలి, జూన్ 20, ప్రభాతవార్త :

వైరా శాసనసభ్యులు మాలోతు రాందాసు నాయక్‌కు సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గురువారం మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీకి హాజరైన వైరా శాసనసభ్యులు రాందాస్‌నాయక్ మొదటిసారిగా కార్యాలయానికి వచ్చిన నేపథ్యంలో ఎంపీపీ తన ఛాంబర్‌లోకి ఆహ్వానించి శాలువాతో సన్మానించారు.

# గొడవలకు పోయి కేసుల పాలు కావద్దు....

కారేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త :

కారేపల్లి మండలం ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాల పరిధిలో వివాదంలో ఉన్న పోడు సాగుదారులు అనవసరంగా గొడవలకు పోవద్దని, కేసుల పాలు కావద్దని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ హితవు పలికారు. కారేపల్లిలో గురువారం ఆయన మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న అటవీ సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానన్నారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కేంద్రంలో ప్రత్యేక చట్టం ద్వారా అందజేసిన హక్కు పత్రాలను అనుగుణంగా ప్రస్తుతం ఏజెన్సీలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా పోడు సమస్యను పరిష్కరిస్తామన్నారు. గొడవలకు తావు లేకుండా ప్రజల సమన్వయనం పాటించాలని సమస్యలు పరిష్కరించే బాధ్యత నాదేనని పునరుద్ఘాటించారు. పోలీసు, ఫారెస్ట్ అధికారులు పోడు సాగుదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సామరస్యంగా సమస్యను పరిష్కరించుకుందామని సూచించారు. ప్రతి చిన్న విషయానికి గొడవలు పడకుండా ఉండాలని, ఆ భూముల్లోకి వెళితే అనవసరంగా



కేసుల పాలవుతారని, ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు సంబంధించి తక్షణమే నివేదిక తయారు చేసి అందివ్వాలని తహశీల్దార్‌కి ఆదేశాలు జారీ చేస్తూ, త్వరలోనే వారికి ఇండ్లతో పాటుగా స్థలాలను అందజేస్తామని తెలిపారు. పనిచేసే ఎమ్మెల్యేనే తప్పా.... మాటల ఎమ్మెల్యేను కానని, త్వరలోనే పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోడు సాగుదారులు మల్లమ్మ, రమేష్, రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సురేందర్ మనియార్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, మాజీ ఎంపీపీ బానోత్ దేవులా నాయక్, నాయకులు అడ్డగోడ ఐలయ్య, బానోత్ రామ్మూర్తి నాయక్, ఈసాల నాగేశ్వరరావు, మేదరి రాజా, ఎండి యాకూబ్ అలీ, ఎండి హానీఫ్, ఎస్‌కె గౌస్‌పాషు, తాజుద్దీన్, ఈసాల ఛాయాదేవి, గుగులోత్ నాగవేణి, ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరీబాయ్ నందరాజ్, ఎంపీడీవో జి సురేందర్, ఆర్ఐలు సామినేని నర్సింహారావు, జార్జ్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, కొత్తూరి రామారావు, మండలకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి



చర్ల, ప్రభాతవార్త :

గత ఐదు నెలలుగా పంచాయతీ కార్మికులు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఉమ్మడి జిల్లాలోని మంత్రులు వెంటనే స్పందించి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చర్ల మండలంలో ఎంపీవో ఎస్కే వలి అజరబీకు వినతిపత్రం అందించారు. కార్మికులకు ఆదివారం సెలవు విధిగా అమలు చేయాలని, ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించే విధంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. అనంతరం ఎంపీవో మాట్లాడుతూ .. వేతనాలకు సంబంధించి కొన్ని గ్రామపంచాయతీలలో చెక్కులు, ట్రెజరీలో పెండింగ్‌లో ఉన్నాయని, తొందరలో వేతనాలు చెల్లింపు విధంగా కృషి చేస్తామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.పద్మ, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిసన అండ్ వర్కర్స్ యూనియన్ చర్ల మండల నాయకులు విజయ్, కళ్యాణ్, పార్వతి, త్రిమూర్తులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీయం పార్టీ నిరంతరం పోరాడుతూ ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పి.సోమయ్య అన్నారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు గురువారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ కార్యకర్తలకు పార్టీ పని, పార్టీ యొక్క పనితీరు, పద్ధతులు అనే అంశంపై కార్యకర్తలకు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజాసమస్యలు పరిష్కారం






అయ్యేంత వరకు కార్యకర్తలు, నాయకులు ప్రజల పక్షాన ఉండి పోరాడాలని ఎన్నికల ముందు రూ.2కోట్లు ఉద్యోగాలు ఇస్తామని, 2014లో ప్రజలకు వాగ్దానం ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. పల్లె దవాఖానాల్లో సిబ్బందిని నియమించాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రానున్న వర్షాకాలంలో ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామాల్లో విషజ్వరాలు సోకకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చా వెంకటేశ్వర్లు, కారం పుల్లయ్య, యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, ఖాదర్‌బాబు బేగ్, కృష్ణ, నాగమణి, పార్వతి, కల్లూరి దేవి, తిరుపతిరావు, రాంబాబు, కొమరం చంటి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

### నులిపురుగుల మందులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని 1 నుంచి 19 సంవత్సరాలు వయస్సు గల పిల్లలందరికి నులిపురుగుల మాత్రలను మింగించారు. గురువారం నర్సాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని జడ్పీటీసీ తెల్లం సీతమ్మ ప్రారంభించారు. మండలంలోని దుమ్ముగూడెం, పర్ణశాల నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ఉన్న పిల్లలందరికి ఈ మందులను మింగించారు. మొత్తం 11,020 మంది పిల్లలు ఉండగా 97 శాతం మంది పిల్లలకు నులి పురుగుల మందులను మింగించినట్లు దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని ఆశ్రమ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న పిల్లలకు నులి పురుగుల మందులను వేశారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల, నర్సాపురం వైద్యాధికారి డా.రేణుకారెడ్డి, డా.సుబాష్, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల, కలెక్టర్‌ను కలిసిన సొసైటీ చైర్మన్, నాయకులు



తల్లాడ, జూన్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను జిల్లా రైతు



సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, గంగదేవిపాడు సొసైటి చైర్మన్ తూము వీరభద్రరావు, పాసంగులపాటి లక్ష్మీనారా యణ, గణేశుల రవిలు గురువారం కలిశారు. ఈ సందర్భంగా విత్తనాలు సకాలంలో అందాయని, ఎరువులు కూడా అదే విధంగా అందేలా చొరవ చూపాలని కోరారు. గంగదేవిపాడు సొసైటీలో గిరిజనులు కూడా ఉన్నారని, ప్రత్యేక చొరవ చూపి ఎరువులు సకాలంలో అందేలా చొరవ చూపాలని వీరభద్రరావు కోరారు. ఈ సందర్భంగా నాయకులు కలెక్టర్, మంత్రి తుమ్మలను సన్మానించారు.

## రాష్ట్ర టియుడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన జర్నలిస్టులు

సత్తుపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:



గత మూడు రోజుల నుండి ఖమ్మం ఉషాహరి కన్వెన్షన్ హాల్‌లో జరుగుతున్న టియుడబ్ల్యూజే రాష్ట్ర ద్వితీయ మహా సభలు గురువారంతో దిగ్విజయంగా ముగిశాయి. చివరిరోజున తెలంగాణ రాష్ట్ర టియుడబ్ల్యూజే రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు వీరహత్‌అలీ, ప్రధాన కార్యదర్శి కె రామనారయణలను ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్‌కె.ఖాదర్‌బాబు, సీనియర్ జర్నలిస్టులు చక్రపు త్రిమూర్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బివి. రామారావు, కె. గురవయ్య, తడికమళ్ల దేవ, కెంపు రాజు , దిశా సుధాకర్, అశోక్, సత్తుపల్లి డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షులు సతీష్, రామకృష్ణ, కోశాధికారి మున్నీర్ పాల్గొన్నారు.

## కార్మికులు,అధికారులు సమయం పాలన పాటించాలి

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త20:

సింగరేణి సీఎండీ ఆదేశానుసారం కార్మికులు,అధికారులు తప్పని సరిగా సమయపాలన పాలించాలని జేకే ఓసీ పీఓ వెంకటేశ్వర్లు కార్మికులకు సూచించారు.ఈ సందర్భంగ గని ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడుతూ,నిబంధనల ప్రకారం విధుల్లో చేరుకోని భోజన సమయంలో విరామం తీసుకోని మరల సమయానికి విధుల్లోకి రావాలన్నారు.రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించటంతో పాటు వ్యక్తిగత భద్రత పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,యునియన్ నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

# మోడి ఆర్థిక విధానాలను వ్యతిరేకించండి




తల్లాడ, జూన్ 20, ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్ట్ తల్లాడ మండల రాజకీయ శిక్షణ తరగతులు గురువారం స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో నిర్వహించారు. తొలుత సీనియర్ కామ్రేడ్ కొంపల్లి వీరయ్య జెండా ఆవిష్కరించగా కామ్రేడ్ మాదినేని రమేష్, కామ్రేడ్ బండ రమేష్‌లు మాట్లాడుతూ నరేంద్ర మోడి అధికారంలోకి వచ్చి మరలా ఇది వరకు చేసిన ఆర్థిక విధానాలను మళ్ళీ ప్రజలపై మోపే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేశారన్నారు. ప్రశ్నించే గొంతుకలని కేసుల పేరుతో మానసికంగా వారిని హింసించి తప్పుదోవ పట్టే విధంగా చేస్తున్నారన్నారు. దేశ భవిష్యత్తు అయిన విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడం నరేంద్ర మోడికి అలవాటైపోయిందన్నారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొని ఎర్రజెండా వైపు సిపిఎం చేసే పోరాటాల వైపు ప్రజా మద్దతు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ బాధ్యులు మాచర్ల భారతి, తాతా భాస్కరరావు, మండల కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, సత్తెనపల్లి రమేష్, నన్నే సాహెబ్, పులి వెంకట నర్సయ్య, పులి కృష్ణయ్య, కళ్యాణం కృష్ణయ్య, జీవరత్నం, రాజబోయిన సైదులు, ముచ్చింతల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో నులి పురుగుల నివారణ కార్యక్రమం



తల్లాడ, జూన్ 20, ప్రభాతవార్త

తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థులు నులి పురుగుల నివారణ మాత్రలను తప్పకుండా వేసుకోవాలని సూచించారు. తల్లాడ మండలంలో 6400 మందికి నులి పురుగుల నివారణ మాత్రలు వేయడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రసూన, హెచ్ఎస్ భాస్కర్, పెద్ద పుల్లయ్య, మేరమ్మ, భద్రమ్మ, ఆర్‌బిఎస్‌కె సిబ్బంది, డాక్టర్ శ్రీనివాస్, ఎఎన్ఎంలు, నాయకులు దగ్గుల కమలాకర్‌రెడ్డి, ఉంగర వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం



కల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త

జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులుక నులి పురుగు నివారణ మాత్రలను మ్రింగించారు. కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తినే ముందు నీటితో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తబస్సుమ్, హెచ్ఎం నివేదిత, సూపర్‌వైజర్లు రామారావు, శ్రీకర్, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# సాయి మందిర నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం



పెనుబల్లి, జూన్ 20, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎడ్ల బంజర్ గ్రామంలో నిర్మిస్తున్న సాయి సేవాశ్రమం మందిర నిర్మాణానికి గ్రామానికి చెందిన తోట గోపయ్య, భాగ్యమ్మ, వారి కుమారుడు తోట వెంకయ్యల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు తోట వెంకట రామారావు, తోట కిరణ్‌లు గురువారం ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. నిర్మాణ దశలో ఉన్న ఈ మందిరం గోపుర నిర్మాణానికి గాను విరాళంగా అందజేశారు. గ్రామ పెద్దలు ఎడ్ల సుబ్బారావు, వేణు బాబు, గోపిశెట్టి సుబ్బారావుల సమక్షంలో ఆలయ నిర్వాహకులు జిల్లెళ్ళ ప్రసాద్, సీతా రతన్నం, చైతన్యలకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సద్గురు సాయి నాథుని జీవితం ఆజన్మాంతం సేవా భావంతోనే గడిచిందని, ఆయన జీవితం ఆదర్శప్రాయమన్నారు. తోటి వారికి సేవ చేస్తూ, ఆధ్యాత్మిక చింతనతో జీవించడంలో కలిగే అనుభూతి గొప్పదన్నారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, జంపా శ్రీను, జంపా హరీష్, గోపిశెట్టి శివబాబు, జోగు శ్రీనివాసరావు, దత్త కిషోర్ పాల్గొన్నారు.

## గ్రామ సమైక్య రికార్డుల తనిఖీ



కల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త

2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను కల్లూరు ఉషోదయ మండల సమైక్య పరిధిలో నడుస్తున్న 46 గ్రామ సమైక్యల పుస్తకాలు, 11 రకాల రికార్డులు, పొదుపులు, అప్పులు, లాభ నష్టాలు, ఆదాయ వ్యయాలు, వసూళ్ళు, చెల్లింపులు తదితర ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కంపెనీ ఆడిటర్లు విష్ణు, బాబురావు, డిఎంజి జనార్ధన్, ఏపిఎం వెంకట రామారావులతో పాటు సీసీలు పాల్గొన్నారు.

## పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణం లోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో గురువారం గంగారం ప్రభుత్వ వైద్యాధికారి అవినాష్ సమక్షంలో పిల్లలకు ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి అల్బెండాజోల్ మాత్రలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్, సీపీఐ నాయకులు యోబు, పాఠశాల ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# భూసార పరీక్షలతో అధిక పంట దిగుబడులు సాధించాలి

**-జిల్లా వ్యవసాయ అధికారిణి**

**ఎస్.విజయనిర్మల వెల్లడి**

*నేలకొండపల్లి, జూన్ 20 (ప్రభాతవార్త):*



రైతులు తమ భూములలో భూసార పరీక్షలు తప్పని సరిగా చేయించుకొని అధిక పంట దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఎస్.విజయనిర్మల వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని వాసవి భవన్



నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతు సదస్సు ప్రారంభంకు ముందు తొలుత జ్యోతిని ఆమె వెలిగించారు. అనంతరం, జరిగిన సదస్సులో ముఖ్యఅతిథి విజయనిర్మల మాట్లాడుతూ రైతులు తమ భూములలో పంట మార్పిడి చేయాలన్నారు. ఎరువులను, పురుగు మందులను తగిన మోతాదులో వినియోగించాలని ఆమె చెప్పారు. అలాగే, జిల్లా ఉద్యానవన అధికారి బి.రమణ, మధిర వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త



డాక్టర్ కే.రుక్మిణీదేవి, కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ టి.భరత్, కీటకశాస్త్ర నిపుణులు కే.నాగస్వాతి, ఉద్యానవన అధికారి పి.అపర్ణ, నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, మధుకాన్ కేన్ ఆఫీసర్ అప్పారావు, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు ప్రసంగించారు. భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ రైతు సదస్సులో సొసైటీ ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చిన్నలింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు, రైతు సదస్సు కమిటి బాధ్యులు మచ్చ రఘుపతిరావు, యలమద్ది లెనిన్, ఏటుకూరి వెంకటరామారావు, గెల్లా జగన్‌మోహన్‌రావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, నెల్లూరి వీరబాబు, మానుకొండ దుర్గారావు, కొమ్మినేని భాస్కరరావు, ఓరుగంటి నారాయణరావు, దేవరశెట్టి లక్ష్మణరావు, బోనగిరి యుగంధర్, గంజికుంట్ల వెంకన్న, రేలా నర్సింహారెడ్డి, జివి రమణగుప్తా, వానం లక్ష్మయ్య, వల్లంచెట్ల భాస్కరరావు, కోడూరి వెంకటాచారీ, పచ్చ తిరుపతయ్య, మందడి చిన్న వెంకటేశ్వర్లు, చిట్ల భాస్కరరెడ్డి, ఎర్ర సైదయ్య, వివిధ గ్రామాల రైతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారులలో నులిపురుగల నివారణ చేపట్టాలి

*నేలకొండపల్లి, జూన్ 20 (ప్రభాతవార్త):*



చిన్నారులలో నులిపురుగుల నివారణ చేపట్టి ఆరోగ్యంను కాపాడుకోవాలని నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ బాలికల పాఠశాల నందు స్థానిక ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంను నిర్వహించారు. చిన్నారి విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం మాత్రలను వారు తినిపించి ప్రారంభించారు. 19ఏళ్ళ లోపు చిన్నారులు అందరూ తప్పకుండా ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను నమిలి మింగాలని వారు చెప్పారు. చిన్నారి విద్యార్థులు అందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని వారు చెప్పారు. వైద్యాధికారి డాక్టర్ ఎస్.నాగమణి మాట్లాడుతూ చిన్నారులలో పౌష్టికాహారం లోపం, నులిపురుగుల వలన రక్తహీనత ఏర్పడుతుందని చెప్పారు. నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను వాడాలని ఆమె చెప్పారు. నేలకొండపల్లి మండలంలో మొత్తం 6477 మంది బాలబాలికలు ఉండగా ఈ రోజు మొత్తం 5690 మందికి నులిపురుగుల మాత్రలను మింగించడం జరిగిందని ఆమె చెప్పారు. మిగిలిన పిల్లలకు ఈ నెల 27వ తేదీన ప్రతి పాఠశాల నందు నులిపురుగుల నివారణ మాత్రలను మింగిస్తామని ఆమె చెప్పారు. నులిపురుగుల నివారణను వంద శాతం పూర్తి చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఉపాధ్యాయులు పి.ప్రభాకర్, పాఠశాల స్టాఫ్‌నర్సు జి.దివ్య, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఇవో వీరన్న, ఎస్.చంద్రశేఖరరావు, పిఎచ్ఎన్ డి.తిరుమలమ్మ, ఏఎన్ఎం కే.యశోద, ఆశ కార్యకర్త పి.కళావతి పాల్గొన్నారు.

# దళితులను భూములను కాపాడాలని తహసిల్దార్‌కు వినతి

*చర్ల, (ప్రభాతవార్త) :*

తన తండ్రి స్వార్జిత భూమిని తనకు అప్పగించాలని గత కొన్ని నెలలుగా పోరాడుతున్న దళిత మహిళకు స్థానిక లక్ష్మీకాలనీ గ్రామస్తులు మద్దతుగా చర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించి గురువారం బాధిత మహిళకు న్యాయం చేయాలని తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గత 50 సంవత్సరాలుగా లక్ష్మీకాలనీ గ్రామంలోని కస్తూర్బా పాఠశాల సమీపంలో గల భూమి మాదాల బాబురావు తండ్రి అబ్రహం పేరిట వ్యవసాయ భూమిగా ఉండేదని, మాదాల బాబురావు చనిపోవడంతో భూ సంబంధిత ఆధారాలు ఇండ్లు కాలిపోయిన ఘటనలో కాలిపోయాయని, ఏకైక వారసురాలిగా ఉన్న మాదాల సదాలు అందజేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. సదాలకు వివాహం అయ్యి వేరే ఊరు అయిన మెట్టినింట్లో ఉంటుండగా స్థలం ఆక్రమణకు గురైందని, కావున బాధితురాలికి సంబంధిత హక్కు పత్రాలను వెలికించి అందజేయాలని, ఆక్రమణకు గురైన భూమిని అందజేయాలని కాలనీ వాసులు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత భారత ఆర్మీ జవాన్ చింతల స్వామి, చింతల త్రివేణి,



మేడిపల్లి వెంకటలక్ష్మి, తడికెల సమ్మక్క, తడికెల అనిత, పాగ సావిత్రి, గంపల రమణ, మాదాల రాజు, మాదాల సూరి, చింతల వజ్రం, మైసా ధనలక్ష్మి, బాధిత మహిళా గడదేశి సదాలు తదితరులు,లక్ష్మీకాలనీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ అనుబంధ ఐఎఫ్‌టీయూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఆటో యూనియన్ కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఆటో కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలని, సంక్షేమ బోర్డును నియమించాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఆటో ఇన్సూరెన్స్ చార్జీలను తగ్గించాలని, ఆటో కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం, 50 సంవత్సరాలు నిండిన ఆటో కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు సతీష్, రవి, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నీట్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

*నేలకొండపల్లి, జూన్ 20 (ప్రభాతవార్త):*



నీట్ పరీక్ష లీకేజీ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి నందు విలేకరులతో బొడ్డు మధు మాట్లాడుతూ నీట్ పరీక్షను రద్దు చేసి ప్రభుత్వం మరల పరీక్ష నిర్వహించాలని ఆయన చెప్పారు. విద్యార్థుల జీవితాలతో కేంద్ర బిజేపి ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆయన విమర్శించారు. నీట్ పరీక్షల అవకతవకల పై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువకులను, విద్యార్థులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రంగా గాయాలు





*నేలకొండపల్లి, జూన్ 20 (ప్రభాతవార్త):*

ముదిగొండ మండలంలోని గోకినేపల్లి గ్రామం వద్ద గల కొత్తగా నిర్మిస్తున్న నేషనల్ హైవే రోడ్డు పైన గురువారం కారు,బైక్ బలంగా ఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్రంగా గాయాలైనాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకులు గోపి,వీరబాబు లను 108 అంబులెన్స్ వాహనంలో నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు వైద్యం నిమిత్తం తరలించారు. గాయపడిన ఇద్దరు యువకులు సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన వారుగా చెబుతున్నారు.

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించండి



*బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :*

బూర్గంపహాడ్ మండలంలోని సంజీవరెడ్డిపాలెం గ్రామంలోని రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ గర్ల్స్ కళాశాలలో వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్యక్రమంలో జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ .. కడుపులో నులి పురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, ఆహారం మరుగుచేతుల ద్వారా లారా చర్మంలో లోపలికి చొచ్చుకుపోవడం వలన వీటి సంక్రమణ వల్ల అనారోగ్యానికి గురవుతారని పేర్కొన్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.అనంతరం విద్యార్థిని, విద్యార్థులు అల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, మెడికల్ ఆఫీసర్ లక్ష్మీసాహితి, సీహెచ్‌వోలు సీ.హెచ్ సత్యవతి, సోమ్లా నాయక్, హెచ్ఈవో రవి, హెచ్ఎంకే తాతారావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభదాయకంగా మలచాలి : కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్20 - ప్రభాతవార్త:

చిన్నరైతుల వ్యవసాయాన్ని లాభదాయకంగా మలచాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయ విస్తరణాధికారుల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతు మారుతున్న ప్రజల అవసరాలు, మార్కెట్ విధానాలకు అనుగుణంగా రైతులు పంటల ఎంపిక, ఆధునిక విధానాలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకునేలా అధికారులు అవగాహనను కలిగించాలన్నారు. ఎకరా వరిసాగు కంటే మనగ సాగు లాభదాయకమని కామారెడ్డి జిల్లాలో నిరూపణ అయిందన్నారు. ప్రతి విస్తరణాధికారి



కనీసం ఒక రైతును మునగ సాగు దిశగా ప్రయోగాత్మకంగా ప్రోత్సహించాలన్నారు. మునగ నాటడానికి, నీటి కుంటల ఏర్పాటుకు ఉపాధి హామి పథకంలో ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. చెట్ల రక్షణగా గట్లపై టేకు మొక్కలు, నీటికుంటల్లో అజోల్ల నాచు పెంపకం, కొర్రమీను పెంపకంతో రైతుల ఆదా యం పెరుగుతుందన్నారు. వరిసాగు లాభ దాయంగా లేదని భావిస్తే ఆయిల్ ఫామ్‌ను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అంతరపంటగా అరటిసాగు చేపట్టవచ్చన్నారు. తేనేటీగల పెంప కాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, జిల్లా మార్కెట్ అధికారి సునిత, విత్తనాభివృద్ధి సంస్థ అధికారి బిక్షం, ఏడీఏ రవికుమార్, ఏవో దీప్ మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు 23ఎకరాల స్థలం కేటాయిస్తాం

## వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తా

## జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

## టీయూడబ్ల్యూయుజే (టీజేఎఫ్) నేతలకు హామీ



ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ఖమ్మంలోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం 23ఎకరాల స్థలాన్ని కేటాయించి వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ తెలిపారు. ఖమ్మంలోని కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గురువారం కలెక్టర్‌ను అభినందించేందుకు వెళ్లిన టీయూడబ్ల్యూయుజే (టిజేఎఫ్) ప్రతినిధి బృందానికి ఇండ్ల స్థలాలు ఇస్తామని ముజామ్మిల్‌ఖాన్ హామీ ఇచ్చారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఎట్టి పరిస్థితుల్లో ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. జీవో నెంబర్ 147 ప్రకారం ప్రభుత్వం 23ఎకరాల 2కుంటల భూమిని కేటాయించిందని ఆయన పేర్కొన్నారు. అందులో 8ఎకరాల భూమి అత్యధిక మార్కెట్ విలువ కలిగి ఉన్నందున ప్రత్యామ్నయ భూమిని పరిశీలిస్తున్నామన్నారు. ఆర్డీవో, తహాశీల్దార్‌లు, సర్వేయర్‌లతో చర్చిస్తున్నట్లు తెలిపారు. అదే ప్రాంతంలో మరో రెండు సర్వే నెంబర్‌లోని భూమికి మార్కెట్ వ్యాల్యూ తక్కువగా ఉన్న 8ఎకరాల భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు. 23ఎకరాల భూమిని ఏకకాలంలో జర్నలిస్టులకు భూమి కేటాయిస్తామని తెలిపారు. నూతన కలెక్టర్‌గా మొదటి ప్రాధాన్యత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. మరో 20రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువను పెంచే అవకాశం ఉన్నందున ఈ సమస్యను వేగవంతంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన వారిలో టీయూడబ్ల్యూయుజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జి.ప్రశాంత్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ముత్యాల కోటేశ్వరరావు, టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి



శెట్టి రజినికాంత్, ఉపాధ్యక్షులు దుంపల భాస్కర్, మందుల ఉపేందర్, ఆదేపు ఉపేందర్, టెంజు టౌన్ అధ్యక్షులు ఎలమందల జగదీష్, ఉపాధ్యక్షులు నరాని సాయి, సాయి కార్తీక్, గువ్వల రాజు, గణేష్, వీడియో జర్నలిస్టు సంఘం నాయకులు సాక్షి సతీష్, భూక్య గణేష్, కల్లూరి గణేష్, లంక సునీల్, దేవేందర్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ నేతలు తోట గణేష్, వెంపటి నాయుడు, మోదుగు శ్రీదర్, ఫోటోగ్రాఫర్స్ సాక్షి రాజు, వల్లభనేని రవి తదితరులు పాల్గొన్నారు.



# టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా విరాహత్ అలీ, కె.రాం నారాయణ

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

టియూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యవర్గాన్ని మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలోనే రాష్ట్ర అధ్యక్షుడిగా కె.విరాహత్ అలీని ఎన్నుకున్నారు. ఖమ్మంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర మహాసభల్లో మిగతా కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు ముగ్గురు కార్యదర్శులు ముగ్గురిని, ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులుగా 16మందిని ఎన్నుకున్నారు. అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ఉపాధ్యక్షులు 1గాడిపల్లి మధు (వరంగల్) 2.ఎంఏకై ఫైసల్ (సంగారెడ్డి), 3. బి.సంపత్‌కుమార్(పెద్దపల్లి), ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ (ఖమ్మం), కార్యదర్శులు 1.కె.శ్రీకాంత్‌రెడ్డి (సంగారెడ్డి), జి.మధుగౌడ్ (వనపర్తి), 3.వి.యాదగిరి(హైదరాబాద్), కోశాధికారి ఎం.వెంకట్‌రెడ్డి (మేడ్చల్), కార్యవర్గ సభ్యులు ఎం.వేణుగోపాలరావు (ఖమ్మం), పి.వేణుమాధవరావు(హన్మకొండ), ఆర్.ప్రకాష్‌రెడ్డి(మంచిర్యాల), ఎం.కర్ణయ్య(నాగర్ కర్నూల్), జి.శ్రీనివాస్ శర్మ(మెదక్), పి.ప్రభాకర్‌రెడ్డి (నల్గొండ), సయ్యద్ అబ్దుల్ లతీఫ్(కామారెడ్డి), జె.సురేందర్‌కుమార్ (జగిత్యాల), ఏ.రవీందర్(కరీంనగర్), ఏ.రాజేష్(కామారెడ్డి), జె.సురేందర్ కుమార్ (జగిత్యాల), ఏ.రవీందర్ (కరీంనగర్), ఏ.రాజేష్ (హైద్రాబాద్), కె.రాజిరెడ్డి (సిద్ధిపేట), సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ (హైద్రాబాద్), కె.అనిల్‌కుమార్ (హైద్రాబాద్), చలసాని శ్రీనివాసరావు (సూర్యపేట), కంకణాల సంతోష్(హన్మకొండ), గుడిపెల్లి శ్రీనివాస్ (రంగారెడ్డి).

# ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేయాలి : కలెక్టర్ జితేశ్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్20 - ప్రభాతవార్త:



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఆరోగ్యం, విద్యపై సమిష్టిగా శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పాల్వంచలోని సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ స ందరర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఆరునెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలను తీసుకుంటే రక్తహీనత దూరమవుతుందన్నారు. 200మంది విద్యార్థులకు మాత్రలను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమాధికారి విజేత, వైద్యశాఖ అధికారి డా.ఎల్.భాస్కర్, డిప్యూటి డీఎంహెచ్ఓ సుకృత, ప్రోగ్రాం అధికారి మధువరన్, డా.బాలాజీ, సీహెచ్ఓ నాగభూషణం, డిప్యూటి డెమో ఎండీ.ఫయాజ్ మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహాల వివరాలను ఆన్‌లైన్ చేయాలి

కొత్తగూడెం సింగరేణి, జూన్20 - ప్రభాతవార్త:



సింగరేణి వసతి గృహాల (క్వార్టర్స్)కు సంబందించిన అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో న మోదు చే యాలని ఏజీఎం పర్సనల్, వెల్ఫేర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం సివిల్ వర్క్‌షాపు, ఎస్టేట్స్ డిపార్టుమెంట్ల అధికారులతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఏజీఎం మాట్లాడుతు సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల వసతిగృహాలు, వాటి స్థితిగతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే క్వార్టర్ల మరమ్మతులు, ఖాళీగా ఉన్న వసతిగృహా నిర్వహణ మెరుగుపడుతుం దన్నారు. గృహాలను ఖాళీ చేసేవారికి హెచ్ఆర్ఏ (అద్దెభత్యం) చెల్లింపులు సులభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పీఎం(ఈఆర్‌పీ) హరప్రసాద్, డీజీఎం(ఎస్టేట్స్) వెంకటాచారి, ఎస్టేట్స్ మేనేజర్ హీర్యా, డీవైపీఎంలు అనిల్, కే.ప్రవీణ్, శివకుమార్, కిరణ్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి : డైరెక్టర్ (పా) ఎన్‌వీకే.శ్రీనివాస్



కొత్తగూడెం సింగరేణి, జూన్20 - ప్రభాతవార్త:

సింగరేణి వసతిగృహాల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంస్థ డైరెక్టర్ (పా) ఎన్‌వీకే.శ్రీనివాస్ అన్నారు. గురువారం కొత్తగూడెం రైటర్స్‌బస్తి, బర్మాక్యాంపు ఏరియాల్లో సంస్థ ఉద్యోగులు, అధికారులకు నూతనంగా నిర్మిస్తున్న వసతిగృహాల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శిథిలావస్థకు చేరిన పాతక్వార్టర్లను తొలగించి వాటి స్థానంలో 195 వసతిగృహాలను నూతనంగా నిర్మిస్తున్నామన్నారు. వీటిలో ఎంఏ టైపు క్వార్టర్లు 57, ఎంసీ - 96, ఎండీ క్వార్టర్స్-42 ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం (సివిల్) సూర్యనారాయణ, డీజీఎం రాజశేఖర్, కేపీసీ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు మృతికి బాధ్యులు ఎవరు నిర్లక్ష్యమా అశ్రద్ధా

**ఫ్లెక్సీకి విద్యుత్ ఘాతానికి సంబంధం ఏంటి ప్యాకర్స్ రవి మృతిపై కేసు**

*క్రైం ఖమ్మం, జూన్ 20,(ప్రభాతవార్త):* ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటనపై ఖానాపూర్ హావేలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. హావేలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని జయనగర్‌కాలనీలో ప్యాకర్స్ అండ్ మూవర్స్ మేస్త్రీగా పనిచేస్తున్న మాదాసు రవి విద్యుత్ తీగలు తాకి మృత్యువాత పడ్డాడు. ఖమ్మంనగరంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన రవి ఇల్లందు ఖమ్మం రోడ్డు మార్గంలోని విజయనగర్ కాలనీలో ఓ భవనంలో నుండి ఇంటి సామాగ్రిని కిందకు తీర్చడానికి కూలీలు అక్కడ చేరుకున్నారు. భవనానికి ఉన్నటువంటి ఫ్లెక్సీని కిందకు దించుతుండగా విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు వారిలో రవితో పాటు మన వ్యక్తి కూడా తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భవనానికి ఉన్నటువంటి ఫ్లెక్సీని తొలగించే సందర్భంలో అప్రమత్తంగా లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు అంటున్నారు. మొత్తం మీద నిర్లక్ష్యం అశ్రద్ధ కానీ ఓ ఫ్లెక్సీ తీసివేసే క్రమంలో విద్యుత్ తీగల తాకిడికి నిండు జీవితం బలైంది. విద్యుత్ లైను కేవలం ఏడడుగుల దూరంలో ఉండని ఫ్లెక్సీని ఒక వైపు నుండి కిందకు వదలడం వల్లే ప్రమాదం జరిగి ఉండొచ్చుఅని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఘటన జరిగిన సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగి నిలిచిపోయింది. సంఘటన స్థలాన్ని రఘునాథపాలెం ఏడిఏ సంజీవ్‌కుమార్ వెళ్లి పరిశీలించి ఈ ప్రమాదానికి విద్యుత్ తీగలు తాకటం వల్లే జరిగిందని భావిస్తున్నారు. మృతుని భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖానాపురంహవేలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.భానుప్రకాష్ తెలిపారు.

# డబుల్ బెడ్‌రూమ్ లబ్ది దారులకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



*వేంసూరు,జూన్ 20, (ప్రభాతవార్త):* సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు మండల పరిధిలోని వేంసూరు - వెంకటాపురం గ్రామంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పేదలకు ఇచ్చినటువంటి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు గురువారం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 60 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేంసూరు తహసీల్దార్ రాజు, ఆర్ఐ చిరంజీవి నాయకులు వెల్లి జగన్మోహన్‌రావు, ఫైజుద్దీన్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నూతన పద్ధతిలో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాబోధన

## ఐసిడిఎస్ సిడిపిఓ చావా కమల ప్రియ



*ఖమ్మం రూరల్, జూన్ 20, (ప్రభాతవార్త):* మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నూతన పద్ధతిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యాబోధనకు శ్రీకారం చుట్టామన్నారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్యా సిలబస్ పైన మాస్టర్ ట్రైని షకీరా, మహిళా ప్రాంగణ ఇన్‌స్ట్రక్టర్ హిమబిందు, బ్లాక్ కోఆర్డినేటర్ షామిలి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ చావా కమలప్రియ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో నవీకరించిన విద్యా విధానంలో చిన్నారులకు బోధన చేయడం జరుగుతుందని ఈ నవీకరణ విధానంపై అన్ని ప్రాజెక్టుల నుంచి ఒక్కొక్క సూపర్‌వైజర్ శిక్షణ తీసుకొని వచ్చారని వారి ద్వారా ప్రాజెక్టులోని మిగిలిన సూపర్‌వైజర్లు,అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. చిన్నారులకు బాల్యం నుంచే మంచి శిక్షణ ఇవ్వాలని పూర్వ ప్రాథమిక వయసులో అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు పిల్లలకు వివిధ నైపుణ్యాలు నేర్పించడం వలన పిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతం చేయడానికి క్రమశిక్షణ, ఆటపాటలతో నవీకరించిన విద్యాబోధన చేయడంతో పాటు వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని కేంద్రాల ద్వారా అందించడం జరుగుతోందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని తల్లులందరు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ ఉషారాణి, సూపర్‌వైజర్లు సంధ్యారాణి, అరుణ,జ్యోతి, సువర్చల, సావిత్రి రాజకుమారి, లక్ష్మి, అమ్మన్, రాజా, విజయలక్ష్మి, గీత అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావు చిరస్మరణీయుడు



*కొత్తగూడెం అర్బన్, జూన్ 20 - (ప్రభాతవార్త):* అక్షరం విలువను గుర్తించి అక్షరంతోనే సమాజ గతిని మార్చేందుకు తుది శ్వాస వరకు కృషి చేసిన రామోజీరావు చిరస్మరణీయుడని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని మార్గదర్శి చిట్‌ఫండ్స్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన రామోజీరావు సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సామాన్య వ్యక్తిగా జీవితాన్ని ప్రారంభించిన రామోజీరావు తన కృషి పట్టుదలతో మహోన్నత వ్యక్తిగా ఎదిగారని, ఎంచుకున్న ప్రతీ రంగంలో ఉన్నతస్థాయికి ఎదగడం ఆయనకే సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో చిట్‌ఫండ్స్ బ్రాంచి మేనేజర్ సునీత, సిబ్బంది సత్యనారాయణ, అచ్యుతరావు, శ్రీధర్, సత్యనారాయణ శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

*ప్రభాతవార్త ఖమ్మం:* విద్యుత్తు ఉపకేంద్రాల్లో మరమ్మత్తులను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల ఉంటుందని రోటరినగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఏఈ దనియాల ఆశోక్ తెలిపారు. 11కెవి శ్రీనగర్ కాలనీ ఫీడర్ నందు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. శ్రీనగర్‌కాలనీ రోడ్ నెంబర్ 1నుండి 16వరకు మధురానగర్ రోడ్ నెంబర్ 7 నుండి 16 రోడ్డు వరకు ముందుగా ప్రకటించిన సమయంలో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళా ఉద్యోగుల ఆరోగ్యశ్రేయస్సుకు చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్)కు టీబీజీకేఎస్ వినతి**



*మణుగూరు, (ప్రభాతవార్త, జూన్ 20 :* సింగరేణి సంస్థలో పనిచేసే మహిళా ఉద్యోగుల ఆరోగ్య శ్రేయస్సుకు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, సింగరేణి సీఅండ్ఎండీ ఇచ్చిన ఆదేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతూ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, నాగేశ్వరరావు, వినయ్, శ్రీనివాస్, రేవన్, ఇమ్రాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ పాత ప్లాంట్‌లో షార్ట్ సర్క్యూట్

*పాల్వంచ క్రైం, జూన్ 20 - (ప్రభాతవార్త):* కేటీపీఎస్ పాత ప్లాంట్‌లో స్విచ్ యార్డు సమీపంలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఇద్దరు కార్మికులు గాయాలపాలైన సంఘటన పాల్వంచలో గురువారం చోటు చేసుకుంది. పాత ప్లాంట్‌లో స్విచ్ యార్డు ప్రాంతంలో బుధవారం రాత్రి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. మరమ్మతులు చేస్తుండగా ఆర్టిజన్లు కార్తీక్, వెంకన్నలకు స్విచ్ యార్డు ప్రాంతానికి చేరుకున్నారు. ఎర్త్ వైర్ బిగిస్తుండగా అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ కావడంతో కార్తీక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంకన్నకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే కార్తీక్‌ను కేటీపీఎస్ ఆస్పత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. కేటీపీఎస్ ఓ అండ్ ఎం షార్ట్ సర్క్యూట్‌లో ఇదనదరు ఆర్టిజన్ కార్మికులకు తీవ్ర గాయాలు అయిన విషయాన్ని యాజమాన్యం గోప్యంగా ఉంచుతోంది.

# అనుమానాస్పద స్థితిలో ఉద్యోగి మృతి

*పాల్వంచ క్రైం, జూన్ 20 - (ప్రభాతవార్త):* అనుమానాస్పద స్థితిలో కేటీపీఎస్ కార్మికుడు మృతి చెందిన సంఘటన పాల్వంచలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బానోత్ భీంజీ (42) స్థానిక కేటీపీఎస్ కర్మాగారంలో ఆఫీస్‌సబారినేట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం ఉదయం అతని కొడుకు సుబ్బు తన పెదనాన్న రామోజీకి ఫోన్ చేసి మంచంపై తన తండ్రి అచేతనంగా పడి ఉన్నాడని చెప్పాడు. దీంతో ఆందోళనకు గురైన రామోజీ తన తమ్ముడి ఇంటికి వెళ్లి చూసి హుటాహుటిన పాల్వంచ కేటీపీఎస్‌ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తన సోదరుడు మృతిపై అనుమానం ఉందని, మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై బాణాల రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేపీ మోడీ ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు కర్మాగారం నిర్మించి తీరాల్సిందే




*కామేపల్లి, జూన్ 20 (ప్రభాతవార్త :* బీజేపీ మోడీ ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు కర్మాగారం నిర్మించి తీరాల్సిందేనని కామేపల్లి జడ్పిటిసి బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్ గురువారం డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో షెడ్యూల్ 13లో ఉన్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు కుంటి సాకులు చెప్పి తప్పించుకోవాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన శాస్త్రీ తప్పదు అన్నారు. 10ఏళ్ళ బీజేపీ పాలనలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వేరే రాష్ట్రానికి తరలించి తెలంగాణకు ద్రోహం చేసిన మోడీ ప్రభుత్వం కనీసం ఈసారైనా బయ్యారంలో ఉక్కు కర్మాగారం స్థాపించి తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు. తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రక్షణ వేదిక చైర్మన్ కోటూరి మానవతారాయ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బయ్యారంలో నాణ్యమైన ఉక్కు లేదన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని, బొగ్గు గనుల శాఖ మంత్రిగా తనకు వచ్చిన అవకాశాన్ని కిషన్‌రెడ్డి సద్వినియోగం చేసుకొని బయ్యారంలో ఉక్కు కర్మాగారం నిర్మించేలా తక్షణమే చర్యలు చేపట్టి తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చాలని, తెలంగాణ యువత బయ్యారం ఉక్కు కర్మాగార సాధనకి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో గురువారం సాయంత్రం బయ్యారం ఉక్కు కర్మాగార సాధన ర్యాలీ ఉద్యమాన్ని ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రారంభించారు. అన్ని రాజకీయ పార్టీలకు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు లేఖలిచ్చి బయ్యారం ఉక్కు కర్మాగార సాధన పోరాటాన్ని ఉధృతం చేయనున్నట్లు వెల్లడించిన మానవతారాయ్. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికృషి చేయాలని ముఖ్యమంత్రిని కూడా త్వరలో కలవనున్నట్లు రాయ్ తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల దృష్టికి తీసుకువెళ్ళి ఢిల్లీ స్థాయిలో బయ్యారం ఉక్కు కర్మాగారం సాధన కోసం ఉద్యమం చేయనున్నట్లు రాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగం చేసిన నాయకులు బానోత్ ప్రవీణ్ నాయక్, మణికంఠ, గణేష్, తరుణ్, షాబుద్దీన్, షకీలేష్, సంతోష్, రషీద్, బాలాజీ, రవీందర్, అంజన్, హేమంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

*జూలూరుపాడు, జూన్ 20 - (ప్రభాతవార్త):* జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడులో విద్యార్థులకు గురువారం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఎంపీపీ లావుడ్యాసోనీ పాల్గొని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

**సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి**

**పేపర్ లీకేజ్‌పై నరేంద్రమోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి**

**నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలి**




**కార్పొరేషన్, జూన్ 20, ప్రభాతవార్త:** నీట్ పరీక్ష లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం సరిత క్లినిక్ సెంటర్‌లో సిపియం ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో నీట్ పరీక్షలు లీకేజ్ వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముందుగా సిపియం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్ నుండి నిరసన ప్రదర్శన నిర్వహించటం జరిగింది. అనంతరం సిపియం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షత జరిగిన సభలో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజిపై తక్షణమే నరేంద్రమోడీ ప్రభుత్వం స్పందించి నిందితులపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పేపర్ లీకేజ్‌పై నరేంద్రమోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. దేశ భవిష్యత్తు తీర్చి దిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. లేని పక్షంలో పార్టీ తరుపున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, ఈ నిరసనలో జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివా సరావు, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, కొండ బోయిన నాగేశ్వరరావు, తాళ్లపల్లి కృష్ణ, పిన్నింటి రమ్య, ఎస్.కె.బషీర్, ఆర్. ప్రకాష్, జిల్లా నాయ కులు వజినేపల్లి శ్రీనివా సరావు, బండారు యాక య్య, పి.నాగసులోచన, అమరావతి, వత్సవాయి జానకిరాములు, తుడుం ప్రవీణ్, చింతల రమేష్, పడిగల నాగేశ్వరరావు, గద్దల రత్తమ్మ, దాసరి నాగేశ్వ రరావు, ఎస్.కె.సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేటు అనుమతులు లేకుండా నడిపిస్తున్న పాఠశాలను గుర్తింపు రద్దు చేయాలి

**ఖమ్మం జిల్లాలో ఇంటర్నేషనల్ స్కూల్స్ గుర్తింపు రద్దు చేయాలి - పిడిఎస్‌యు డిమాండ్**



**ఖమ్మం విద్యావిభాగం, జూన్ 20, ప్రభాతవార్త:** ప్రైవేట్ కార్పొరేటు అనుమతులు లేకుండా నడిపిస్తున్న పాఠశాలను గుర్తింపు రద్దు చేయాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్‌కు గురువారం వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కార్పొరేటు విద్యా సంస్థలు నడుపుతున్న వాటిని రద్దు చేయాలని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని వారు కోరారు. అదే విధంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గురుకులాలు, హాస్టల్స్ అద్దె భవనాలతో నడుపుతున్న సొంత భవనాలను ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, జిల్లాలో యూనివర్సిటిని ఏర్పాటు చేయాలని ఈ వినతిలో తెలిపినట్లు వారు సూచించారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ ఎలాంటి పర్మిషన్లు లేకుండా నడిపిస్తున్నారని ఖమ్మం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్ ఎలాంటి పర్మిషన్ లేకుండా కూడా వేరే ప్లేస్‌లో అడ్మిషన్ చేస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు తెలియజేశారు. నిర్లక్ష్యంగా ఉన్న వాటిపై తక్షణమే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించాలని కోరారు. లేని పిడిఎస్‌యు జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు మణికంఠ, సందీప్‌గోపి, శ్రీకాంత్, సాగర్ పాల్గొన్నారు.

# న్యాకు న్యాయం చేయండి

**లక్ష్మీపురం కర్ర యార్డ్ గేటులో కారు అడ్డంగా నిలిపిన బాధితుడు**





**బూర్గంపహాడ్, జూన్ 20, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం నుంచి సారపాక ఐటిసికి ట్రాక్టర్లతో కర్రలోడను తీసుకువెళ్తుతుంటారు. ఈ కర్ర లోడను ట్రాక్టర్‌పై పేర్చకుండా ఇష్టం వచ్చినట్లు చేస్తూ జాతీయ రహదారిపై విచ్చలవిడిగా జమాల్‌కర్రలు రోడ్డుపై పడుతూ ఉంటాయి. ఈ క్రమంలో హెవీ ట్రాఫిక్ ఉన్న జాతీయ రహదారిపై ట్రాక్టర్లు వెనుక చెల్లా చెదురుగా పడిపోతున్న జమాయిల్ కర్రలు ట్రాక్టర్ వెనుక వస్తున్న వాహనదారులకు పలు రకాల ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఒక్కొక్కసారి వాహనదారులకు ప్రాణాలు పోయే పరిస్థితి ఎక్కువగా ఉంది. దీనిలో భాగమే శుక్రవారం సాయంత్రం లక్ష్మీపురంకు చెందిన ఓ యువకుడు తన కారుపై వస్తుండగా ట్రాక్టర్‌పై చెల్లా చెదురుగా మిషన్‌తో లోడ్ చేసినటు వంటి కర్రలు జారిపడి కారుపై పడ్డాయి. ఆ యువకుడు వెంటనే ట్రాక్టర్‌కు అడ్డం తిరిగి నా కారు పాడైపోయింది నా పరిస్థితి ఏంటి అని అడగ్గా సదరు కాంట్రాక్టర్ మధ్యవర్తుల ద్వారా మేము బాగు చేయిస్తామని చెప్పడంతో ఆ కారు బాధితుడు భద్రాచలం షోరూమ్‌కి తీసుకెళ్లగా సుమారుగా 10వేలు అవుతాయని చెప్పడంతో సదరు కాంట్రాక్టర్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో బాధితుడు లక్ష్మీపురంలో జమాల్ కర్ర పడి డ్యామెజ్ అయిన కారును లక్ష్మీపురం కర్రయార్డు గేటులో అడ్డుగా పెట్టి నాకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

# నేడు నగరంలో విద్యుత్‌కు అంతరాయం

**కార్పొరేషన్, జూన్ 20, ప్రభాతవార్త:** నగరంలో దంసాలపురం సబ్‌స్టేషన్ నుండి ధంసలాపురం ఫీడర్ మెయింటెన్స్‌పై అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీంతో ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు అగ్రహారం కాలనీ, ఎస్ఆర్‌హోమ్స్, దంసలాపురం ఓల్డ్‌కాలనీ, న్యూకాలనీ, సీతారాంపురం, కొత్తూరు బృందావనం కాలనీ, లోటస్ హిల్స్, శ్రీరామ్‌నగర్‌రోడ్ నెంబర్ 11 నుండి 14 ఏరియాలో కరెంట్‌కు అంతరాయం ఏర్పడనుందని కావున ప్రజలు సహకరించాలని ఎండి అబ్దుల్ ఖదీర్, ఏఈ టౌన్‌ఫోర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పౌరులకు చట్టాలపై అవగాహన అవసరం

**ఖమ్మం లీగల్, జూన్ 20, ప్రభాతవార్త:** వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని చట్ట ప్రయోజనాలను తెలుసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ తరుపున ఛీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సంస్థ వారు నిర్వహించిన కార్యక్రమంలో వివరించారు. కేసుల సత్వర పరిష్కారానికి లోక్ ఆదాలత్‌లను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం అట్టడుగు వర్గాల వారికి సంవత్సర ఆదాయం 3లక్షల లోపు ఉన్నవారికి ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ప్రభుత్వ న్యాయవాదిని నియమిస్తామని అలాగే ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే విధంగా న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ యం.వలరాజు, ఏఐడి సంస్థ డైరెక్టర్ పి.యస్.యస్.హరిప్రసాదరావు, కోఆర్డినేటర్స్, కె.శ్రీనివాస్, రాజేష్, సంస్థ టీం మెంబర్స్‌పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలి

**చంద్రుగొండ, జూన్ 20 - ప్రభాతవార్త:**



విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ ఎస్ఈ భీకంసింగ్ మండల విద్యుత్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. కార్యాలయంలో విదునయత్‌శాఖ అధికారులతో ఎస్ఈ భీకంసింగ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రుగొండ నుంచి తిప్పనపల్లి మీదుగా పెనగడప గ్రామానికి ఫీడర్ లైన్ రూ.70 లక్షలతో త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అధిక లోడ్‌ను తట్టుకునేందుకు సబ్ స్టేషన్‌లో పాత బ్రేకర్ల స్థానంలో రూ.20 లక్షలతో రెండు కొత్త బ్రేకర్లు మంజూరయ్యాయన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.